నీలగిరి నిత్యపద్యం

ఆటవెలది

నాటికాలమందు మేటిగా కొనసాగె
భ్రూణహత్యలెల్ల భువనమందు
దాని ఫలితమిపుడు తరుణి లు దొరకక
వరుడు బాధపడియె వసుధయందు

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి

RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.



సంచిక : 358 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | శనివారం | 25-04 -2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00


# బెంగాల్‌లో జగిల్ రాజ్ ఖేల్ ఖతం

- భారీ ఓటింగ్ బిజెపి అధికారానికి సూచిక
- టిఎంసి పూర్తి మహిళా వ్యతిరేక పార్టీ
- ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు



కోల్‌కతా,

: పశ్చిమ బెంగాల్‌లో నమోదైన భారీ పోలింగ్.. రాష్ట్రంలో మమత ఆధ్వర్యంలోని టీఎంసీ జంగిల్ రాజ్ పాలనకు అంతం అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. బెంగాల్‌లోని డుమ్ డుమ్‌లో శుక్రవారం జరిగిన బీజేపీ ప్రచార సభలో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడి టీఎంసీ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమ బెంగాల్‌లో గురువారం జరిగిన తొలి దశ ఓటింగ్‌లో భారీ స్థాయిలో పోలింగ్ నమోదైన సంగతి తెలిసిందే. ఈ అంశంపై కూడా మోదీ మాట్లాడారు. తొలి దశ ఎన్నికల్లో రికార్డ్ స్థాయిలో పోలింగ్ నమోదైందంటే అది టీఎంసీ మహా

-మిగతా 2 లో

# ఢిల్లీ నుంచి బీజేపీని తరిమేస్తా..

- బెంగాల్ తర్వాత ఢిల్లీనే లక్ష్యం
- బీజేపీని అధికారంలోంచి కూలదోయడమే నా లక్ష్యం
- సీఎం మమతా బెనర్జీ ప్రకటన



న్యూఢిల్లీ

పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో గెలిచిన తర్వాత తమ తదుపరి లక్ష్యం ఢిల్లీ పీఠం నుంచి బీజేపీని కూలదోయడమేనని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ప్రకటించారు. గురువారం చౌరింగీలో జరిగిన ఒక ఎన్నికల సభలో ఆమె మాట్లాడుతూ బెంగాల్‌లో విజయం సాధించిన తర్వాత బీజేపీని నాశనం చేయాలని అనుకుంటున్నామని, కమలం పార్టీని గద్దె దించి ఢిల్లీలో అధికారాన్ని కైవసం చేసుకుంటామని అన్నారు.

-మిగతా 2 లో



## ఆర్టీసీ సమ్యలపై ప్రభుత్వం
# సానుకూలం

- సమ్మెపై జేఏసీతో మంత్రుల చర్చలు
- ఆర్టీసీని బలోపతేం చేద్దామన్న భట్టి

హైదరాబాద్,

ఆర్టీసీ సమ్మెపై చర్చలు కొలిక్కి వచ్చినట్లేనని భావిస్తున్నారు. ప్రభుత్వం కూడా కార్మికుల పట్ల సానుకూలతతో ఉన్నట్లు సమాచారం. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన సచివాలయంలో ఆర్టీసీ జేఏసీ నేతలతో మంత్రుల బృందం భేటీ కొనసాగుతోంది. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, వివేక్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి చాలా బాధాకరమని పేర్కొన్నారు. ఇలాంటి విషాదకర ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు.ఆర్టీసీని మనం బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉంది. బీఆర్ఎస్ పాలనలో ఆర్టీసీ చిన్నాభిన్నమైంది. అప్పటి పాలకులు ఎంత కఠినంగా వ్యవహరించారో మీకందరికీ తెలుసు. గత పాలకుల మాదిరిగా మేము వ్యవహరించబోం. ఆర్టీసీకి సంబంధించిన పాలన, విధానపరమైన నిర్ణయాలపై చర్చిద్దాం. కార్మికుల సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించు కుందామని భట్టి అన్నారు. మొత్తం 32 డిమాండ్లను జేఏసీ నేతలు మంత్రుల ముందు ఉంచారు. ఇప్పటికే 29 డిమాండ్లపై సానుకూలంగా ఉన్నామని మంత్రి పొన్నం ప్రకటించిన నేపథ్యంలో.. మూడు కీలక డిమాండ్లపై మంత్రులు, జేఏసీ నేతలు చర్చిస్తున్నారు. ప్రభుత్వంలో విలీనం, కార్మిక సంఘాలకు గుర్తింపు, పీఆర్‌సీపై

-మిగతా 2 లో



## ఆర్టీసీ డ్రైవర్
# బలిదానం

సమ్మెలో విషాదం

- నర్సంపేటలో ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం
- 90 శాతం కాలిన గాయాలు.. హైదరాబాద్‌కు తరలింపు
- చికిత్స పొందుతూ శంకర్ గౌడ్ కన్నుమూత
- డ్రైవర్ మరణంపై సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం దిగ్భ్రాంతి
- ఇది ప్రభుత్వ హత్యేనని బండి సంజయ్ ఫైర్
- ఆత్మ బలిదానాలు వద్దని హరీష్ రావు పిలుపు

హైదరాబాద్,

ఆర్టీసీ సమ్మెపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డ నర్సంపేట డిపో ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి చెందారు. హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. అపోలో ఆస్పత్రిలో శంకర్ గౌడ్ మృతదేహానికి పోస్టుమార్టం పూర్తైంది. బంధువులకు శంకర్ గౌడ్ మృతదేహాన్ని అప్పగించారు.

-మిగతా 2 లో

## చిన్నస్వామిలో
# కింగ్ షో..

- 206 రన్స్ టార్గెట్ ఉఫ్..
- గుజరాత్‌ను చిత్తు చేసిన ఆర్సీబీ..!
- 206 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన బెంగళూరు
- పాయింట్ల పట్టికలో రెండో ప్లేసుకు చేరిన ఆర్సీబీ



న్యూఢిల్లీ

ఐపీఎల్ 2026లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐదో విజయం సాధించింది. శు క్రవారం బెంగళూరులోని చిన్నస్వామి క్రికెట్ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచులో ఆర్సీబీ.. 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్.. 3 వికెట్ల నష్టానికి 205 పరుగులు చేసింది

-మిగతా 2 లో

## ఆమ్‌ఆద్మీ పార్టీకి
# భారీ షాక్..

పార్టీకి ఎంపీ రాఘవ్ చద్దా గుడ్‌బై

- మరో ఇద్దరు ఎంపీలతో కలిసి నబీన్ సమక్షంలో బీజేపీలో చేరిక
- మొత్తం ఏడుగురు ఎంపీలు కమలం గూటికి చేరుతున్నట్లు ప్రకటన
- దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పి తమ పార్టీ ఎంపీలను బీజేపీ లాక్కుంటున్నదని ఆప్ ఆగ్రహం



న్యూఢిల్లీ,

అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్‌ఆద్మీపార్టీకి (ఆప్) భారీ షాక్ తగిలింది. పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన రాజ్యసభ సభ్యులు రాఘవ్ చద్దా, అశోక్ మిట్టల్, సందీప్ పాఠక్ శుక్రవారం బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్ సమక్షంలో కాషాయ కండువా

-మిగతా 2 లో

## పశ్చిమ బెంగాల్
# ఎన్నికల్లో విజయం బీజేపీదే

- మొదటి దశలో 110కి పైగా సీట్లు గెలుస్తాం
- కేంద్రహోంమంత్రి అమిత్ షా ధీమా



కోల్‌కతా,

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం బీజేపీదే అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. మొదటి దశ ఎన్నికల్లో 152 స్థానాలకు గాను బీజేపీ 110కి పైగా సీట్లు కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ పర్యటనలో ఉన్న ఆయన కోల్‌కతాలో

-మిగతా 2 లో

## గర్భాన్ని కొనసాగించాలని ఏ
# కోర్టూ బలవంతం చేయలేదు

- మైనర్ అబార్షన్‌పై సుప్రీం తీర్పు



2 లో

## 90 లక్షల మెట్రిక్ టన్నుల
# ధాన్యం కొనుగోలు


- 8,500 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- ఇప్పటికే 5,000 కొనుగోలు కేంద్రాలు ప్రారంభం
- కొనుగోలు కేంద్రాలలో మౌలిక సదుపాయాలు
- ఎప్పటికప్పుడు ధాన్యాన్ని తరలించేందుకు రవాణ వసతి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్,

: రబీ సీజన్ లో ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే 20 జిల్లాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం చేరుతుండడంతో కొనుగోళ్లు ప్రారంభం అయ్యాయని సాగు ఆలస్యం అయినందున మరో 13 జిల్లాల్లో కొనుగోలు ప్రక్రియ ఇంకా మొదలు పెట్టలేదని ఆయన పేర్కొన్నారు. రబీ సీజన్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై శుక్రవారం రోజున డాక్టర్ బి.ఆర్.

-మిగతా 2 లో




## ఒక్క నెలలో 46,750
# మందిపై వేటు!

- మెటా, ఒరాకిల్, మైక్రోసాఫ్ట్‌లో భారీగా కోతలు
- వచ్చే నెల్లో 8 వేల మందిని తొలగించనున్న మెటా

వాషింగ్టన్

టెక్ కంపెనీల్లో ఉద్యోగాల ఊచకోత కొనసాగుతూనే ఉన్నది. ఆటోమేషన్‌లో భారీ పెట్టుబడులు, కృత్రిమ మేధ(ఏఐ) ప్రభావం కారణంగా చాలా కంపెనీలు వేలాది మంది ఉద్యోగులను తొలగిస్తున్నాయి. రాయిటర్స్ కథనం ప్రకారం మే 20న ప్రారంభయ్యే మలి విడత కోతలు ఈ ఏడాది చివరి నాటికి కొనసాగే అవకాశం ఉన్నది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ తమ మొత్తం ఉద్యోగుల సంఖ్యలో 10 శాతం మందిని (సుమారు 8 వేల మంది) ఇప్పటికే తొలగించాయి. ఒక్క నెలలోనే మెటా, ఒరాకిల్, మైక్రోసాఫ్ట్ కంపెనీల్లో సుమారు 46,750 మంది ఉద్యోగాలు కోల్పోయారు.అమెజాన్ కూడా ఇటీవల సుమారు 30 వేల మంది ఉద్యోగులను ఇంటికి పంపింది. సీఎన్‌బీసీ నివేదిక ప్రకారం.. మైక్రోసాఫ్ట్ కంపెనీ 51 ఏండ్ల చరిత్రలో తొలిసారి స్వచ్ఛంద ఉద్యోగ విరమణ

-మిగతా 2 లో

## తెలంగాణలో మరో
# కొత్త పార్టీ




నేడు పార్టీపేరును ప్రకటించనున్న కవిత

- కార్యకర్తల సమక్షంలో జెండా, ఎజెండా వెల్లడి
- తెలంగాణ ప్రజా జాగృతి అంటూ ప్రచారం

హైదరాబాద్,

తెలంగాణలో మరో కొత్త పార్టీ పురుడుపోసుకుంటుంది. శనివారం కవిత కొత్త పార్టీ ప్రకటించబోతున్నారు. పార్టీ పేరు ప్రకటన విడుదల కాబోతున్నది. శనివారం ఉదయం 10 గంటలకు.. కవిత తన పార్టీ పేరును ప్రకటించబోతున్నారు. జెండా, ఎజెండా విడుదల చేయబోతున్నారు. తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపు కాబోతున్నది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, కామ్రేడ్ పార్టీలకు ధీటుగా పోరాటానికి సిద్ధం అవుతున్న కవిత

-మిగతా 2 లో

# బెంగాల్‌లో జంగిల్ రాజ్ ఖేల్ ఖతం

మొదటి తరువాయి

జంగిల్ రాజ్ ప్రభుత్వానికి అంతం మొదలైనట్లే. రాష్ట్రంలో బీజేపీ కచ్చితంగా అధికారంలోకి వస్తుంది. బీజేపీకి అండగా నిలుస్తున్న మహిళా ఓటర్లకు ధన్యవాదాలు. గురువారం నాడు బీజేపీకి లభించిన మద్దతు పార్టీ విజయ శంఖారావం పూరించినట్లే. బెంగాల్‌లో ఎక్కడ ప్రజాస్వామ్యాన్ని తన నిరంకుశత్వంతో టీఎంసీ అంతం చేసిందో, అక్కడే, మొదటి దశలోనే ప్రజలు ప్రజాస్వామ్య దేవాలయాన్ని నిర్మించడం ప్రారంభించారు. బీజేపీ అధికారంలోకి రాగానే ఆయుష్మాన్ భారత్ యోజన పథకాన్ని వర్తింపజేస్తాం. అర్హులైన వారికి ఐదు లక్షల వైద్యం అందిస్తాం. ప్రభుత్వం ఏర్పడ్డ తొలి క్యాబినెట్ మీటింగ్‌లోనే దీనిపై నిర్ణయం తీసుకుంటాం. టీఎంసీ మహిళా వ్యతిరేక పార్టీ. మహిళలు అభివృద్ధి చెందాలని టీఎంసీ కోరుకోవడం లేదు. మహిళల భద్రతే బీజేపీ మొదటి ప్రాధాన్యం. బెంగాల్ ఆడబిడ్డలు అత్యాచారానికి గురై న్యాయం కావాలని కోరితే.. ఆడబిడ్డలు బయటకు రాకూడదని టీఎంసీ ప్రభుత్వం చెబుతోంది. మహిళలు కలలు కనడాన్ని టీఎంసీ అంగీకరించదని వ్యాఖ్యానించారు. ఆర్‌జీ కర్ ఆస్పత్రిలో హత్యాచారానికి గురైన బాధిత యువతి తల్లి రత్న దేవ్‌నాథ్‌ను ప్రధాని మోదీ కలిశారు. ఆమెను బీజేపీ ఈ ఎన్నికల్లో తన పార్టీ తరఫున పానిహటి నుంచి బరిలోకి దింపింది. ఈ అంశంపై మోదీ స్పందించారు. రత్న దేవ్‌నాథ్.. తన కూతురును కష్టపడి డాక్టర్ చేసింది. కానీ, టీఎంసీ ప్రభుత్వం ఆమె కూతురును తీసుకెళ్లింది. మేం ఆమె తల్లిని మా అభ్యర్థిగా నిలబెట్టాం అని మోదీ అన్నారు.

# ఢిల్లీ నుంచి బీజేపీని తరిమేస్తా..

మొదటి తరువాయి

'బీజేపీకి మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్న ప్రతి ఒక్కరి పేర్లను వారి చిరునామాలతో సహా నేను నమోదు చేసుకుంటున్నా. గుర్తుంచుకోండి మీకు (బీజేపీకి) మమ్మల్ని ఓడించే సత్తా లేదు. మేం అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడుతున్నాం. మా హక్కుల కోసం పోరాడుతున్నాం. నేను పుట్టింది బెంగాల్‌లో, ఆఖరి శ్వాస తీసుకునేది కూడా బెంగాల్‌లోనే' అని ఆమె అన్నారు. 'నేను అధికార పీఠాన్ని ఆశించను. ఢిల్లీలో బీజేపీని అధికారంలోంచి కూలదోయడమే నా లక్ష్యం. బెంగాల్‌లో వారి పతనం అనివార్యమే అయినప్పటికీ, ఢిల్లీ నుంచి కూడా వారిని కూలదోయాల్సిందే' అని ఆమె పేర్కొన్నారు. అయితే ఆమె ప్రకటనను కేంద్ర హోం మంత్రి అమిత్ షా అపహాస్యం చేశారు.

# ఆర్టీసీ సమ్మెలపై ప్రభుత్వం సానుకూలం

మొదటి తరువాయి

చర్చలు కొనసాగుతున్నాయి. ఆర్టీసీ బోర్డు పరిధిలోని సమస్యలను యాజమాన్యం, ఉద్యోగులు పరిష్కరించుకోవాలని.. ప్రభుత్వ పరిధిలోని అంశాలను పరిష్కరిస్తామని మంత్రులు తెలిపారు.

# చిన్నస్వామిలో కింగ్ షో..

మొదటి తరువాయి

అనంతరం ఆర్సీబీ 18.5 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ టైటాన్స్.. భారీ స్కోరు చేసింది. ఓపెనింగ్ బ్యాటర్ సాయి సుదర్శన్ (100) సెంచరీతో 205/3 స్కోరు చేసింది. ఓ దశలో ఈజీగా 230ం రన్స్ చేసేలా కనిపించిన గుజరాత్‌ను.. ఆర్సీబీ బౌలర్లు తక్కువ స్కోరుకే పరిమితం చేశారు.అనంతరం భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు.. ఏ దశలోనూ ఇబ్బంది పడలేదు. మూడో ఓవర్ చివరి బంతికి జాకబ్ బెథెల్ (14) ఔట్ అయ్యాడు. ఈ వికెట్ తర్వాత అసలు విధ్వంసం ప్రారంభమైంది. విరాట్ కోహ్లీ (44 బంతుల్లో 81 రన్స్), దేవ్ దత్ పడిక్కల్ (27బంతుల్లో 55 రన్స్) పోటాపోటీగా బౌండరీలు బాదడంతో ఆర్సీబీ విజయం దిశగా అడుగులు వేసింది. వీరిద్దరూ రెండో వికెట్‌కు 59 బంతుల్లో 115 పరుగులు జోడించారు. జట్టుకు విజయాన్ని ఖరారు చేశారు. చివర్లో వికెట్లు పడినా.. కృనాల్ పాండ్యా (12 బంతుల్లో 23 రన్స్) లాంఛనాన్ని పూర్తి చేశాడు. దీంతో ఆర్సీబీ 18.5 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది.కాగా ఈ సీజన్‌లో తమ హోమ్ గ్రౌండ్ అయిన బెంగళూరులోని చిన్నస్వామిలో ఆర్సీబీ ఐదు మ్యాచులు ఆడింది. మరో రెండు హోమ్ లీగ్ మ్యాచులను ఆ జట్టు.. రాయ్‌పూర్ వేదికగా ఆడనుంది. చిన్నస్వామిలో ఆడిన ఐదింట్లో ఆర్సీబీ.. నాలుగు మ్యాచులలో గెలుపొందింది. ఢిల్లీ క్యాపిటల్స్ చేతిలో మాత్రం ఓడిపోయింది. ఇక ఈ విజయంతో ఆర్సీబీ.. పాయింట్ల పట్టికలో రెండో ప్లేసుకు దూసుకెళ్లింది. ఆ జట్టు ఖాతాలో ప్రస్తుతం 10 పాయింట్లు.. ం1.101 నెట్ రన్ రేట్ ఉంది. గుజరాత్ టైటాన్స్.. ఏడు మ్యాచులలో మూడు విజయాలతో ఏడో ప్లేసులో నిలిచింది.

# పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో విజయం బీజేపీదే

మొదటి తరువాయి

మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో బీజేపీ విజయం తథ్యమన్నారు. రెండో దశలోనూ తామే ఎక్కువ సీట్లు నెగ్గుతామన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేది బీజేపీనే అంటూ ప్రకటించారు. మమతా బెనర్జీ, టీఎంసీ ప్రభుత్వానికి ఘోర పరాజయం తప్పదని హోంమంత్రి అమిత్ షా జోస్యం చెప్పారు. అందుకు మొదటి దశలో 92.88 శాతం ఓటింగ్ నమోదు కావడమే నిదర్శనమన్నారు. బెంగాల్ ఓటర్లు అభివృద్ధిని ఎంచుకున్నారని తొలి దశ ఎన్నికలతో స్పష్టమైందని చెప్పుకొచ్చారు. బెంగాల్‌లో మార్పు కోసం ప్రజలు ఉత్సాహంగా ఓట్లు వేశారన్నారు. మహిళల రక్షణ బీజేపీ మొదటి ప్రాధాన్యత అని పేర్కొన్నారు. అవినీతిపరులకు శిక్ష తప్పదని హెచ్చరించారు. బెంగాల్‌లో బీజేపీ, పార్టీ అభ్యర్థులు తమ అంచనాలకు తగినట్లుగా పని చేశారని కితాబిచ్చారు. మరోవైపు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా పోలింగ్ ప్రక్రియను నిర్వహించారంటూ ఎన్నికల సంఘం, స్థానిక పోలీసులు, భద్రతా దళాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. చాలా కాలం తర్వాత ఒక్కరి ప్రాణం కూడా పోకుండా జరిగిన బెంగాల్ ఎన్నికలు ఇవేనని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. కాగా, ఈనెల 23న పశ్చిమ బెంగాల్, తమిళనాడు అసెంబ్లీలకు ఎన్నికలు జరిగాయి. తమిళనాడులో 234 స్థానాలకు ఒకేసారి పోలింగ్ జరగ్గా.. పశ్చిమ బెంగాల్‌లో మాత్రం తొలి దశలో 152 స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. మిగిలిన 142 స్థానాలకు ఏప్రిల్ 29న పోలింగ్ జరగనుంది. మే 4న ఫలితాలు వెల్లడిస్తారు.

# 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

మొదటి తరువాయి

అంబేద్కర్ సచివాలయంలో పౌర సరఫరాల శాఖాధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, అడిషనల్ డైరెక్టర్ రోహిత్ సింగ్ డిప్యూటీ కమిషనర్ కొండల్ రావు,జెనరల్ మేనేజర్ ధాన్యం కొనుగోళ్ళు,÷నాన్స్,మార్కెటింగ్ లతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ధాన్యం ఉత్పత్తి రికార్డు స్థాయిలో పెరిగినందున అదే స్థాయిలో ముందెన్నడూ లేని రీతిలో ఈ రబీ సీజన్ లో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందన్నారు.ధాన్యం కొనుగోలుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా 8,500 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఇప్పటికే 5,000 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు ఆయన వెల్లడించారు. 20 జిల్లాల్లో ఇప్పటికే ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభం అయ్యిందని,సాగు ఆలస్యం అయినందున మరో 13 జిల్లాలో కొనుగోలు ప్రక్రియ ఇంకా మొదలు పెట్టలేదన్నారు. క్షేత్రస్థాయి నుండి వస్తున్న సమాచారం ప్రకారం రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రానుందున అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరిపి అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. ఇప్పటి వరకు నాలుగు లక్షల 89 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్టు ఆయన తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ ఉంచేందుకు గాను 12 లక్షల మెట్రిక్ టన్నులు నిలువ ఉంచేందుకు వీలుగా గోదాములు గుర్తించామని,మరో 20 లక్షల బాయిల్డ్ రైస్ ను నిలువ ఉంచేందుకు గాను జిల్లాల వారీగా కేటాయింపులు జరిపినట్లు ఆయన తెలిపారు.

# ఆర్టీసీ డ్రైవర్ బలిదానం

మొదటి తరువాయి

స్వస్థలానికి శంకర్ గౌడ్ మృతదేహం తరలించారు. గురువారం ఆర్టీసీ డ్రైవర్ పెట్రోల్ పోసుకొని నిప్పంటిచుకున్న విషయం తెలిసిందే. గత రెండ్రోజులుగా ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగిన విషయం తెలిసిందే. ఈ సమ్మెలో భాగంగా గురువారం రాష్ట్రంలోని అనేక చోట్ల కార్మికులు నిరసనలు చేపట్టారు. ఈ క్రమంలోనే వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసీ డిపో ఎదుట కార్మికులు నిరసన చేపట్టారు. ఈ సమ్మెలో పాల్గొన్న శంకర్‌గౌడ్(55) పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఆయనను వెంటనే వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అప్పటికే 90 శాతం కాలినగాయాలు కావడంతో హైదరాబాద్‌కు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందారు. అత్యక్రియలకు ప్రముఖ రాజయకీయ నాయకులు హాజరుకానున్నారు. మరోవైపు.. ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ బలవన్మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శంకర్ గౌడ్ కుటుంబానికి అండగా ఉంటామని, ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ధైర్యం, మనోబలం కలగాలని ప్రార్థించారు. క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయం ఆ కుటుంబాన్ని దు:ఖసాగరంలో ముంచిందని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరుపుతుందని, వారి సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నాలు చేస్తుందని గుర్తు చేశారు. ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శంకర్ గౌడ్



కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ఆర్టీసీ కార్మికులు ఆందోళన చెందవద్దని క్షణికావేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని విజ్ఞప్తి చేశారు.

**ఇది ప్రభుత్వ హత్యే: బండి సంజయ్**

మరోవైపు డ్రైవర్ మృతిపై కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శంకర్ గౌడ్ ది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని ఆరోపించారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలు పట్టించుకోనందునే ఆయన ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**బలిదానాలు వద్దు: హరీశ్ రావు పిలుపు**

లిఆర్టీసీ కార్మిక సోదరుడు శంకర్ గౌడ్ ఆత్మబలిదానం మా హృదయాలను తీవ్రంగా కలిచివేసిందని మాజీ మంత్రి హరీశ్ రావు పేర్కొన్నారు.లి సంస్థను కాపాడేందుకు, కార్మికుల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన శంకర్ గౌడ్ కు ఘన నివాళులు అర్పించారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఎక్స్ లో ఓ పోస్ట్ పంచుకున్నారు.

"హక్కుల సాధన కోసం సంఘటితంగా పోరాడాలి తప్ప, ఇలాంటి ఆత్మబలిదానాలకు ఎవరూ ఒడిగట్టవద్దని హృదయపూర్వకగా మనవి చేస్తున్నాం. శంకర్ గౌడ్ మృతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదే బాధ్యత. ఈ ప్రభుత్వ ఆలస్యం, నిర్లక్ష్యం వల్ల ఇలాంటి పరిస్థితి వచ్చింది. అధికారంలోకి రాగానే ఆర్టీసీ విలీన ప్రక్రియను పూర్తి చేస్తామని, ఇతర అన్ని సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి మాట తప్పడంవల్లే ఈ దుస్థితి వచ్చింది. మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు సైతం అమలు చేయకుండా ఇంకెన్నాళ్లు కాలం గడుపుతావు రేవంత్ రెడ్డి? ఇలా ఎంత మందిని బలి తీసుకుంటావు?

ఆర్టీసీ కార్మికుల న్యాయమైన ఆవేదనను పరిగణలోకి తీసుకొని, ప్రభుత్వం తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు ప్రారంభించి, కార్మికుల్లో విశ్వాసం కల్పించాలి. శంకర్ గౌడ్ అమరుడైన రోజును "అపాయింటెడ్ డే" గా ప్రకటించి, ఆయన త్యాగానికి తగిన గౌరవం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఆర్టీసీ కార్మిక సోదరులారా, మీరు చేస్తున్న పోరాటానికి మేమంతా అండగా ఉన్నాం. అధైర్యానికి లోనుకాకండి. కలిసికట్టుగా, న్యాయబద్ధంగా పోరాడి మన హక్కులను సాధించుకుందాం. ఎలాంటి తొందరపాటు చర్యలకు పాల్పడవద్దని మరోసారి మనవి చేస్తున్నాం." అని హరీశ్ రావు ట్వీట్ లో పేర్కొన్నారు.

# ఆమ్‌ఆద్మీ పార్టీకి భారీ షాక్..

మొదటి తరువాయి

కప్పుకున్నారు. మిగిలిన నలుగురు ఆప్ ఎంపీలు మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్, స్వాతీ మలివాల్, రాజీందర్ గుప్తా, విక్రమ్ సాహ్నీ తర్వాత బీజేపీలో చేరతారు. పార్టీలో చేరిన ముగ్గురు ఎంపీలకు నబీన్ పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడిన రాఘవ్ చద్దా ఒక పార్టీకి చెందిన మొత్తం ఎంపీలలో మూడింట రెండు వంతుల మంది మరో పార్టీలో విలీనం కావచ్చని రాజ్యాంగం చెబుతున్నదని అన్నారు. రాజ్యసభలో ఆప్‌ను బీజేపీలో విలీనం చేయడానికి సంబంధించి రాజ్యసభ చైర్మన్ సీపీ రాధాకృష్ణన్‌కు ఒక లేఖ సమర్పించినట్లు చెప్పారు. లేఖతోపాటు అవసరమైన అన్ని పత్రాలను అందచేసినట్లు చద్దా చెప్పారు. ఆప్‌కు చెందిన 10 మంది రాజ్యసభ ఎంపీలలో ఏడుగురు బీజేపీలో చేరితే సంజయ్ సింగ్, సంత్ బల్బీర్ సింగ్ సీచేవాల్, ఎన్‌డీ గుప్తా మాత్రమే మిగులుతారు. మూడింట రెండు వంతుల మంది ఎంపీలు పార్టీ మారితే వారికి పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టం వర్తించే అవకాశం లేదు. ఎంపీలు పార్టీని వీడటంపై ఆప్ కన్వీనర్, ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ ఎక్స్‌లో స్పందించారు. పంజాబీలకు బీజేపీ మళ్లీ ద్రోహం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆప్‌పై చద్దా ధ్వజం

అంతకుముందు, విలేకరుల సమావేశంలో అశోక్ మిట్టల్, సందీప్ పాఠక్‌తో కలసి విలేకరుల సమావేశంలో పాల్గొన్న రాఘవ్ చద్దా ఆప్ రాజ్యసభ ఎంపీల్లో మూడింట రెండు వంతుల మంది బీజేపీలో విలీనం కావడానికి రాజ్యాంగ నిబంధనలను ఉపయోగించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఆప్‌కు రాజీనామా చేసి తాము కూడా బీజేపీలో చేరనున్నట్లు ప్రదీప్ పాఠక్, అశోక్ మిట్టల్ ప్రకటించారు. తన రక్త స్వేదాలతో పెంచి పోషించిన పార్టీ తన వ్యవస్థాపక సిద్ధాంతాల నుంచి పక్కకు తప్పుకుందని చద్దా చెప్పారు. తన 15 ఏండ్ల యవ్వనాన్ని పార్టీ కోసం ధారపోశానని, ఇప్పుడు ఆ పార్టీ తన సిద్ధాంతాలు, విలువలు, నైతిక సూత్రాల నుంచి వేరుపడిందని ఆయన చెప్పారు. వారి పాపాలలో తాను పాలుపంచుకోలదలచుకోలేదని, వారి నేరంలో తనకు ప్రమేయం లేనందున వారి స్నేహానికి తాను అర్హుడిని కానని ఆయన వ్యాఖ్యానించారు.

**ఏం తక్కువ చేశామని బీజేపీ పంచన చేరావ్: ఆప్ మండిపాటు**

తమ పార్టీకి చెందిన 10 మంది రాజ్యసభ ఎంపీల్లో ఏడుగురు బీజేపీలో చేరిన తర్వాత కూడా బీజేపీ ఆపరేషన్ కమలం చేపడుతున్నదని ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్)ఆరోపించింది. తమ ఏడుగురు ఎంపీలను లాక్కునేందుకు ఈడీ, సీబీఐని బీజేపీ ఉపయోగిస్తున్నదని ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ ఆరోపించారు. చద్దాకు కోరిన పదవులన్నీ ఇచ్చామని, చివరకు బీజేపీ పంచన చేరారని ఆయన విమర్శించారు. భయాన్ని సృష్టించి ఆపరేషన్ కమలాన్ని ప్రారంభించేందుకు బీజేపీ ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించుకుందని ఆయన ఆరోపించారు.

# తెలంగాణలో మరో కొత్త పార్టీ

మొదటి తరువాయి




పార్టీ ప్రకటన ఎలా ఉండబోతుంది అనేది ఉత్కంఠ రేపుతోంది. కవిత పార్టీకి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మేడ్చల్ అద్వయ కన్వెన్షన్ సెంటర్ వేదికగా బహిరంగ సభలో కవిత తన పార్టీ పేరును ప్రకటించబోతున్నారు. ఈ సభకు సుమారు 30 వేల మంది జన సమీకరణ చేస్తున్నట్లు జాగృతి శ్రేణులు తెలిపారు .మేడ్చల్ సభలోనే కవిత పార్టీ పేరు జెండా, ఎజెండాను ప్రకటించనున్నారు. కవిత పార్టీ పేరు 'తెలంగాణ ప్రజా జాగృతి', 'తెలంగాణ ప్రజా వికాస సమితి' అంటూ జోరుగా ప్రాచారం సాగుతోంది. ఈమేరకు ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేశారు. గన్ పార్క్ లోని అమరవీరుల స్థూపం వద్ద నివాళు లతో కవిత కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. తెలంగాణ జాగృతి పేరుతోనే ఇప్పటికే చేరికలు ప్రారంభమయ్యాయి. బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాబురావు, పలువురు కార్యకర్తలు కవిత సమక్షంలో పార్టీలో చేరారు. జాగృతి జనం బాట కార్యక్రమంతో పార్టీకి సంబంధించిన గ్రౌండ్ వర్క్‌ను ఆమె పూర్తి చేశారు. అటు అధికార పార్టీ కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్ పార్టీ నీ ,మరోవైపు బిజెపిని టార్గెట్ చేస్తూ కామెంట్స్ చేస్తున్నారు కవిత. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు కవిత. కవిత పార్టీ ప్రకటనతో తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు నాంది పలకనున్నారు. ఇంటిపార్టీతో బంధం తెంచుకున్న ఆమె తెలంగాణ రాజకీయాల్లో కొత్త జెండా పాతబోతున్నారు. తనకున్న పరిచయాలు, వాక్చాతుర్యంతో ఆమె ముందుకు నడవాలని చూస్తున్నారు. ప్రధానంగా మహిళలను, ఎస్సీ, బిసి వర్గాలను అక్కున చేర్చుకోవడం ద్వారా పార్టీని బలోపేతం చేసేందుకు నిర్ణయించినట్లు తెలుస్తోంది.

# గర్భాన్ని కొనసాగించాలని ఏ కోర్టూ బలవంతం చేయలేదు

## మైనర్ అబార్షన్‌పై సుప్రీం తీర్పు

**న్యూఢిల్లీ**



ఏ న్యాయస్థానం కూడా ఇష్టం లేకుండా గర్భాన్ని కొనసాగించాలని మహిళను, అందునా ఒక బాలికను బలవంతం చేయలేదని పేర్కొన్న సుప్రీం కోర్టు ఏడు నెలల తన గర్భాన్ని వైద్యపరంగా తొలగించుకోవడానికి 15 ఏండ్ల బాలికకు అనుమతి ఇస్తూ శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. జన్మించబోయే బిడ్డ ఎంపిక కంటే.. గర్భం దాల్చిన బాలికకే ప్రాధాన్యత ఉంటుందని, అటువంటి గర్భాన్ని కొనసాగించడం వల్ల మైనర్ మానసిక ఆరోగ్యం, విద్యావకాశాలు, సామాజిక హోదా, వివాహంపై దుష్ప్రభావాలు పడే అవకాశం ఉందని జస్టిస్‌లు బీవీ నాగరత్న, ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొన్నది.మహిళ పునరుత్పత్తి స్వేచ్ఛకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అదే సమయంలో.. ఇష్టంలేని గర్భాన్ని మోస్తున్న మహిళను దానిని కొనసాగించాలని బలవంతం చేస్తే అది రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించడమే అవుతుందని తెలిపింది. ఈ కేసులో మైనర్ అవాంఛితంగా వచ్చిన గర్భాన్ని కొనసాగించాలని అనుకోవడం లేదని, ఈ విషయం ఆమె రెండుసార్లు ఆత్మహత్యా యత్నాల ద్వారా వెల్లడైందని ధర్మాసనం పేర్కొన్నది.

# ఒక్క నెలలో 46,750 మందిపై వేటు!

మొదటి తరువాయి

పథకం అమలవుతున్నది. ఈ ఏడాది ద్వితియార్థంలో మరిన్ని కోతలకు ఈ కంపెనీలు సిద్ధమవుతున్నాయి. మెటా సీఈవో జుకర్‌బర్గ్ ఈ విషయమై ఇప్పటికే ఉద్యోగులకు సూచన చేస్తూ ఏఐ వల్ల పెద్ద టీమ్‌ల అవసరం తగ్గొచ్చని తెలిపారు. మరోవైపు వచ్చే నెల్లో మరో 8 వేల మంది ఉద్యోగులను మెటా ఇంటికి పంపనుంది

# ఆర్టీసీ కార్మికులకు న్యాయం జరిగేదాకా బీజేపీ పోరాటం

-: శ్రీరాములు యాదవ్


**మహేశ్వరం, ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం డిపోలో మూడవ రోజు కొనసాగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీజేపీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ నర్సంపేట డ్రైవర్ శంకర్ గౌడ్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, "ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి. శంకర్ గౌడ్ మరణానికి ప్రభుత్వం బాధ్యత వహించాలి. కార్మికుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలి. లేనిపక్షంలో






రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ ధర్నాలు చేపడుతుంది. ఆర్టీసీ కార్మికులకు న్యాయం జరిగేదాకా బీజేపీ ఊరుకోదు" అని హెచ్చరించారు. కార్యక్రమంలో జాతీయ కిసాన్ మోర్చా నాయకుడు బసవ పాపయ్య గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్, జిల్లా నాయకులు మిద్దె సుదర్శన్ రెడ్డి, అనంతయ్య గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ మధు, ఎస్టీ మోర్చా రాష్ట్ర నాయకుడు దేశ్యనాయక్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సుదర్శన్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి వనంపల్లి శ్రావణ్, మాజీ సర్పంచ్ కాసుల సురేష్, ఓబీసీ మండల అధ్యక్షుడు రఘువీర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు ఎర్ర పాండు, ఎస్టీ మోర్చా జిల్లా నాయకులు పాండు నాయక్, జి. రాజు, ఆర్టీసీ జేఏసీ నాయకులు, కార్మికులు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేపు శ్రీ వాసవి అమ్మవారి తిరునక్షత్ర మహోత్సవం



**వినోబా నగర్, ఏప్రిల్ 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** శ్రీదేవి--భూదేవి సమేత కళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి తిరునక్షత్ర మహోత్సవం ఘనంగా జరగనుంది అని ఉదయం 6 గంటలకు అమ్మవారికి అభిషేకం, 8 గంటలకు హోమం, 9.30 గంటలకు సామూహిక కుంకుమార్చన నిర్వహించబడుతుంది. అనంతరం అన్నప్రసాదం వితరణ జరుగుతుంది అని భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి పరిపూర్ణ అనుగ్రహం పొందాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం



**మర్రిగూడ, ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మర్రిగూడ గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండల ఎంపీడీవో జీ.సీ. మున్నయ్య మాట్లాడుతూ, "దేశ అభివృద్ధికి మూలం గ్రామాభివృద్ధి. స్థానిక స్వపరిపాలనా వ్యవస్థ అయిన పంచాయతీరాజ్ గ్రామ అభ్యుదయానికి చిహ్నం. పల్లెలు ప్రగతి పథంలో నడిచినప్పుడే దేశం అభివృద్ధి సాధ్యమవుతుంది. నాలుగు అంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తోంది" అని అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి యూసుఫ్, వార్డ్ మెంబర్లు నల్ల శేఖర్ గౌడ్, హనుమంతు, అంజమ్మ, యాదమ్మ, ప్యారా లీగల్ వాలంటీర్ పగడాల లింగయ్య, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ప్రథమ చికిత్స కిట్ల పంపిణీ



**మర్రిగూడ, ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం లెంకలపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులను సర్పంచ్ అయితగోని పద్మ వెంకటయ్య గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలకు ప్రథమ చికిత్స కిట్లను ఫీల్డ్ అసిస్టెంట్ ఎర్పుల యాదయ్యకు అందజేశారు. గ్రామస్థాయి పనుల్లో కూలీల ఆరోగ్య రక్షణకు ఈ కిట్లు ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ ఉమాదేవి, ఉప సర్పంచ్ మేతరి శంకర్, వార్డు సభ్యులు గుండెపురి శ్రీను, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

-ఎంపీడీవో కృష్ణయ్య



**వెల్దండ, ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వెల్దండ మండలంలోని కొట్ర గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులను ఎంపీడీవో కృష్ణయ్య శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి గృహప్రవేశ కార్యక్రమాలను సమయానికి నిర్వహించాలి. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన లక్ష్యాల ప్రకారం మండలంలోని అన్ని గ్రామాల్లో ఏప్రిల్ 26 లోపు గృహప్రవేశాలు పూర్తిచేయాలి" అని సూచించారు. కార్యక్రమంలో హౌజింగ్ ఏఈ పల్లవి, పంచాయతీ కార్యదర్శి భాస్కర్ పాల్గొన్నారు. ఎంపీడీవో కృష్ణయ్య సర్పంచులు, వార్డు సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో సహకరించాలని కోరారు.

## భూమన్న కుటుంబానికి తపాలా బీమా చెక్కు




**నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** చర్ల తిర్మలాపూర్ గ్రామానికి చెందిన కుమారస్వామి గత సంవత్సరం ఉయ్యాలవాడ తపాల కార్యాలయంలో తపాలా బీమా తీసుకున్నారు. గత జూన్‌లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ నేపథ్యంలో శుక్రవారం వనపర్తి డివిజన్ తపాలా పర్యవేక్షకుడు భూమన్న ఉయ్యాలవాడ తపాల కార్యాలయంలో మృతుడి భార్య పల్లవికు రూ.15 లక్షల తపాలా బీమా పరిహారం చెక్కును అందజేశారు. తపాలా బీమా ద్వారా కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు.

## విద్యార్థిని భవిష్యత్తు కోసం ఆర్థిక సాయం



**వెల్దండ, ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పోతేపల్లి గ్రామానికి చెందిన వెంకటయ్య కుమార్తె ఉన్నత విద్యాభ్యాసం కోసం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి రూ.10,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "విద్య జీవితం మార్చే శక్తి. బాలికల విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి. పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్యతో సమాజంలో మంచి స్థానాన్ని సంపాదించాలి" అని సూచించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## చెరువుల పరిరక్షణకు మంత్రికి నివేదిక సమర్పించిన తెలంగాణ వ్యవసాయ

-రైతు సంక్షేమ కమిషన్



**హైదరాబాద్, ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** చిన్నపాటి సాగునీటి వనరుల పునర్వ్యవస్థీకరణ, చెరువుల పరిరక్షణ కమిటీల ఏర్పాటు, చెరువుల మట్టి తొలగింపు అంశాలపై రూపొందించిన సమగ్ర నివేదికను తెలంగాణ వ్యవసాయ-రైతు సంక్షేమ కమిషన్ ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికు సమర్పించింది. కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి ఆధ్వర్యంలో సాగునీటి, వ్యవసాయ శాఖ అధికారులు, వాలంటరీ ప్రతినిధులు, నిపుణులతో సమావేశాలు జరిగాయి. చెరువుల నీటి నిల్వ సామర్థ్యం పెంచేందుకు డిసిల్టింగ్ ప్రాముఖ్యత, పరిరక్షణకు స్థిరమైన వ్యవస్థ అవసరమని చర్చించారు. కమిషన్ సభ్యులు కేవీఎన్ రెడ్డి, భవాని మరికంటి, గడుగు గంగాధర్, సునీల్, రాంరెడ్డి గోపాల్ రెడ్డి, మెంబర్ సెక్రటరీ గోపాల్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వం రైతుల దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం చెరువుల పరిరక్షణ, సమర్థవంతమైన నీటి వినియోగంపై కట్టుబడి ఉందని కమిషన్ పేర్కొంది.

## ఆర్టీసీ సమ్మెకు బీజేపీ మద్దతు



**నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆర్టీసీ కార్మికుల సమ్మెకు మద్దతుగా శుక్రవారం నాగర్‌కర్నూల్‌లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలి. లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధమవుతుంది. ఆర్టీసీ కార్మికులకు అండగా నిలుస్తుంది" అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ చెవ్వ ప్రమోద్ కుమార్, రాజేశ్వర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, చందు, శ్రీనాథ్ గౌడ్, కృష్ణ, పర్వతాలు, పరుశరామ్, శివ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- బి. దత్తు నాయక్





**మహేశ్వరం, ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం డిపో వద్ద ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మెకు ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బి. దత్తు నాయక్ మద్దతు తెలిపారు. మూడు రోజులుగా మండుటెండలో సమ్మె చేస్తున్న కార్మికులకు విప్లవి వందనాలు తెలియజేస్తూ, డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్య పట్ల విచారం వ్యక్తం చేశారు. "ఆత్మహత్యలతో సమస్యలు పరిష్కారం కావు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కార్మికుల డిమాండ్లన్నింటిని ఒప్పుకోవాలి. తద్వారా సమ్మెకు ముగింపు పలకాలి" అని ఆయన సూచించారు. సమ్మె చేస్తున్న కార్మికులకు టెంటు వేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని పోలీసు, ప్రభుత్వ అధికారులను కోరారు. ఎండలో అస్వస్థతకు గురైన కార్మికులను ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. కార్మికుల నాయకులతో ప్రభుత్వం తక్షణమే చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని, కార్మికులకు భరోసా ఇవ్వాలని ఆయన విన్నవించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కొమగల రాజు, దేవేంద్ర గౌడ్, గణేష్, పెయింటిష్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

### క్యూ ఆర్ కోడ్ భూమి సర్వే – పారదర్శకత వైపు అడుగో...

# లేక కొత్త సవాళ్ల ఆరంభమో?

**(తెలంగాణ ప్రభుత్వం కొత్త భూ సర్వే చేపడుతున్న సమయంలో ప్రత్యేక కథనం)**




తెలంగాణలో భూమి రికార్డుల సంస్కరణల పేరుతో మరో కీలక దశ ప్రారంభమైంది. "భూ భారతి" పేరుతో ప్రవేశపెట్టిన క్యూ ఆర్ కోడ్ ఆధారిత భూమి సర్వే విధానం ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. గతంలో అమలులోకి వచ్చిన "ధరణి" వ్యవస్థతో వచ్చిన అనుభవాల మధ్య, ఈ కొత్త ప్రయోగం ప్రజల్లో ఆశలకూ, అనుమానాలకూ ఒకేసారి దారి తీస్తోంది.ప్రస్తుతం రాష్ట్రంలోని కొద్ది మండలాల్లో పైలట్ ప్రాజెక్టుగా అమలు అవుతున్న ఈ విధానం, త్వరలో అన్ని జిల్లాలకు విస్తరించే అవకాశం ఉంది. వనపర్తి వంటి జిల్లాల్లో ఇంకా పూర్తి స్థాయి అమలు ప్రారంభం కాలేదైనా, ఈ మార్పు ప్రభావం ఎలా ఉండబోతోందన్నదే ఇప్పుడు ముఖ్యమైన ప్రశ్న.ఈ కొత్త విధానంలో ప్రతి భూమికి ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్య (భూధర్ క్యూ ఆర్ ) కేటాయిస్తూ, పాస్‌బుక్‌పై క్యూ ఆర్ కోడ్ ముద్రిస్తారు. ఆ కోడ్‌ను స్కాన్ చేస్తే భూమి యజమాని వివరాలు, సర్వే నెంబర్,విస్తీర్ణం, మ్యాప్ వివరాలు---అల్ ఒకే క్లిక్‌లో అందుబాటులోకి వస్తాయి. డ్రోన్లు,ఆధారిత సాంకేతికతతో భూమి సర్వే చేసి, వాస్తవ పరిస్థితులను డిజిటల్ రికార్డులతో అనుసంధానం చేయడం ఈ విధానం ప్రధాన లక్ష్యం.ఇక్కడ ప్రశ్న ఏమిటంటే---ఈ సాంకేతికత నిజంగా రైతుకు న్యాయం చేస్తుందా? లేక మరో కొత్త సమస్యలకు తలుపులు తెరుస్తుందా?గతంలో ధరణి వ్యవస్థలో ఎదురైన ప్రధాన సమస్యలు---తప్పుదిద్దుకునే అవకాశం లేకపోవడం, ఫీల్డ్ రియాలిటీకి డేటా సరిపోకపోవడం, పాత వివాదాలు కొనసాగిపోవడం---ఇవన్నీ ఈ కొత్త విధానంతో పరిష్కారమవుతాయని ప్రభుత్వం చెబుతోంది. కానీ, అమలు ప్రక్రియలో పారదర్శకత లేకపోతే, అదే సమస్యలు కొత్త రూపంలో తిరిగి వచ్చే ప్రమాదం లేకపోలేదు.ముఖ్యంగా పాత భూ వివాదాల విషయంలో ఈ విధానం ఎలా వ్యవహరిస్తుందన్నది కీలకం. డ్రోన్ సర్వేలో కనిపించే మ్యాప్, పాత రికార్డులు, స్థానిక వాస్తవ పరిస్థితులు---ఈ మూడింటి మధ్య తేడాలు ఉంటే, వాటిని "డిస్ప్యూట్"గా గుర్తించడం జరుగుతుంది. అయితే, ఆ వివాదాల పరిష్కారం త్వరగా జరుగుతుందా? లేక మరింత కాలం లంబించబడుతుందా? అన్నది ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్న అంశం.ఇంకా ఒక ముఖ్యమైన కోణం---భూమి విస్తీర్ణం మార్పులు. సర్వే తర్వాత అసలు భూమి పరిమాణం తక్కువగా తేలితే, రైతు పొందుతున్న ప్రయోజనాలపై ప్రభావం పడే అవకాశం ఉంది. ముఖ్యంగా రైతుబంధు వంటి పథకాలలో, భూమి పరిమాణం ఆధారంగా లబ్ధి ఉండడం వల్ల, ఈ మార్పులు కొంత అసంతృప్తికి దారి తీసే అవకాశం ఉంది.

అయితే, మరోవైపు ఈ విధానం వల్ల కొన్ని స్పష్టమైన ప్రయోజనాలు కూడా కనిపిస్తున్నాయి. భూమి హద్దులు ఖచ్చితంగా నిర్ణయించబడటం, నకిలీ పత్రాలపై నియంత్రణ, బ్యాంకు రుణాల సులభతరం---ఇవి రైతుకు సహాయపడే అంశాలు. ముఖ్యంగా భూమి కొనుగోలు, అమ్మకాల్లో పారదర్శకత పెరగడం ఒక సానుకూల పరిణామం. రాజకీయ కోణంలో చూస్తే, ఈ ప్రాజెక్ట్ ప్రభుత్వం కోసం ఒక పరీక్షగా మారనుంది. సక్రమంగా అమలు చేస్తే ప్రజల్లో విశ్వాసం పెరుగుతుంది. గతంలో వచ్చిన విమర్శలను తగ్గించుకోవడానికి ఇది ఒక అవకాశంగా నిలుస్తుంది. కానీ, అమలు లోపాలు, రైతులకు నష్టం కలిగించే పరిణామాలు ఎదురైతే, అదే అంశం ప్రభుత్వానికి వ్యతిరేకంగా మారే ప్రమాదం ఉంది.అంతిమంగా,క్యూ ఆర్ కోడ్ ఆధారిత భూమి సర్వే ఒక సాంకేతిక మార్పు మాత్రమే కాదు---ఇది ప్రజల విశ్వాసాన్ని సంపాదించే పరీక్ష. ఈ వ్యవస్థ విజయవంతం కావాలంటే, కేవలం సాంకేతికత సరిపోదు. గ్రామ స్థాయిలో అవగాహన, పారదర్శకత, వేగవంతమైన వివాద పరిష్కారం---ఈ మూడు అంశాలు సమన్వయంతో నడవాలి.రైతు భూమి కేవలం ఆస్తి కాదు---ఆయన జీవనాధారం. ఆ జీవనాధారంపై తీసుకునే ప్రతి నిర్ణయం జాగ్రత్తగా ఉండాలి. క్యూ ఆర్ కోడ్ సర్వే రైతుకు న్యాయం చేసే సాధనంగా మారుతుందా... లేక మరో కొత్త వివాదాల ఆరంభమవుతుందా... అన్నది రాబోయే రోజులు నిర్ణయించనున్నాయి.

మీ
**గంగవరం రామకృష్ణారెడ్డి**
**సీనియర్ జర్నలిస్ట్**
**వనపర్తి**



# ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం



నారాయణ పల్లి లో గ్రామసభ లో మౌలిక వసతులపై చర్చిస్తున్న సర్పంచ్ రంగు లత శ్రీనివాస్ గౌడ్


ర్యాకల్ దేవ్ పల్లి లో మాట్లాడుతున్న సర్పంచ్ మద్దెల రమాదేవి సంపత్

**ఎలిగేడు, ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎలిగేడు మండలంలోని ర్యాకల్దేవుపల్లి జీపీ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీరాజ్ దినోత్సవాన్ని సర్పంచ్ మద్దెల రమాదేవి--సంపత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "1993 ఏప్రిల్ 24న అమలులోకి వచ్చిన 73వ రాజ్యాంగ సవరణ చట్టం స్థానిక స్వపరిపాలన, అధికార వికేంద్రీకరణకు చిహ్నం. గ్రామాభివృద్ధి ద్వారానే దేశ అభివృద్ధి సాధ్యమవుతుంది" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో సర్పంచులు కప్పల ప్రవీణ్, రాధ గంగా జమున, శైలజ, కొమురయ్య, వెంకట్ రెడ్డి, లత--శ్రీనివాస్, రజిత, బాపయ్య, వాణి, వెంకటేశ్ గౌడ్, తిరుపతి యాదవ్, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


స్వచ్ఛ భారత్ పై ప్రతిజ్ఞ చేపిస్తున్న రాముల పల్లె సర్పంచ్ సిద్ది తిరుపతి యాదవ్

# స్వీయ గణనకు ప్రజల సహకారం కోరిన తహసీల్దార్

**ఎలిగేడు, ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎలిగేడు మండలంలో ప్రత్యేక ఎస్ఐఆర్ క్యాంపు ప్రారంభమైందని తహసీల్దార్ యాకన్న తెలిపారు. ప్రతి రోజు ఒక గ్రూప్ చొప్పున మ్యాపింగ్ చేయించుకోవాలని ప్రజలకు సూచించారు. ప్రజాప్రతినిధులు, విద్యాసంస్థలు, స్వయం సహాయక సంఘాలు, దేవాలయాలు, మసీదులు, చర్చిల సిబ్బంది తమ కుటుంబ సభ్యులతో కలిసి తప్పనిసరిగా బీఎల్వోల వద్ద మ్యాపింగ్ చేయించుకోవాలని ఆయన కోరారు.జనగణన--2027లో భాగంగా స్వీయ గణన ప్రక్రియను ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు తమ ఇళ్ల వద్ద నుంచే ౦వ.ఎవఅ౦బ౦.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్ ద్వారా కుటుంబ వివరాలను నమోదు చేసుకోవచ్చని, నమోదు అనంతరం వచ్చే 11 అంకెల ప్రత్యేక ఐడీని భద్రపరచుకోవాలని సూచించారు.ఎన్యూమరేటర్ ఇంటికి వచ్చినప్పుడు ఆ ఐడీ చూపించడం ద్వారా ధృవీకరణ సులభంగా పూర్తవుతుందని, ప్రజలు ఈ డిజిటల్ అవకాశాన్ని వినియోగించి జనగణన--2027 విజయవంతం చేయాలని తహసీల్దార్ యాకన్న పిలుపునిచ్చారు.


తహసిల్దార్ యాకన్న

# యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు




ధూళికట్ట రైతు వేదిక లో రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు

**ఎలిగేడు, ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ధూళికట్ట గ్రామ రైతువేదికలో శుక్రవారం కృషి విజ్ఞాన కేంద్రం రామగిరికిల్లా, ఎలిగేడు వ్యవసాయశాఖ సంయుక్తంగా అవగాహన సదస్సు నిర్వహించారు.శాస్త్రవేత్తలు డాక్టర్ వెంకన్న, డాక్టర్ భాస్కర్ రావు, డాక్టర్ కిరణ్ పెళ్లి మాట్లాడుతూ, "రైతులు యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధ్యమవుతాయి. భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలి. సమతుల్య ఎరువుల వినియోగం, పచ్చి రొట్టె ఎరువులు, సేంద్రియ ఎరువులు పంటలకు మేలు చేస్తాయి" అని సూచించారు.భూసార పరీక్షల ప్రాముఖ్యతను ప్రత్యక్షంగా చూపించి, ఉచిత పరీక్షలు, కార్డుల పంపిణీ జరుగుతున్నాయని తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ కొమురయ్య, ఏవో ఉమాపతి, ఏఈఓ శరణ్య, రైతులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో సత్యసాయి

# బాబా ఆరాధన



**షాద్ నగర్, ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 15వ ఆరాధన దినోత్సవం సందర్భంగా పట్టణంలోని సత్యసాయి సేవా మందిరంలో శుక్రవారం ఉదయం సేవాదళ్ సభ్యులు నగర సంకీర్తన నిర్వహించారు.ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో బస్ స్టాండ్ ఆవరణలో పెద్ద ఎత్తున అన్నప్రసాద వితరణ (నారాయణ సేవ) చేపట్టారు. సాయంత్రం మందిరంలో ప్రత్యేక భజన కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ కే. శ్రీనివాస్ రెడ్డి, సేవాదళ్ సభ్యులు ప్రకాశ్, వెంకటస్వామి, రవీందర్, శ్రీను, నాగేశ్వర్ రావు, రాములు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు రోజుకూలీ 800 రూపాయలు ఇవ్వాలి: నారి ఐలయ్య



**తిప్పర్తి, ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఉపాధి హామీ కూలీలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజుకూలీ 800 ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎంపీడీవోకు వినతిపత్రం అందజేసి, "ప్రస్తుతం కూలీలకు నిర్ణయించిన 307 కూడా అందడం లేదు. పే స్లిప్పులు ఇవ్వడం లేదు. ఈ--కేవైసీ విధానం వల్ల చాలామంది ఉపాధి కోల్పోతున్నారు. వెంటనే రద్దు చేయాలి" అని ఆయన పేర్కొన్నారు. కూలీలకు మౌలిక వసతులు, ప్రమాద బీమా, కనీసం 200 రోజుల పని కల్పించాలని, భూమిలేని పేదలకు 12,000 సాయం హామీని అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.కార్యక్రమంలో సంఘం నాయకులు గండమల్ల రాములు, మన్నెం బిక్షం, భీమగాని గణేష్, పోకల శశిధర్, శరత్, జానయ్య, సతీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సమ్మెకు సంఘీభావం తెలిపిన కార్తీక్ రెడ్డి



**మహేశ్వరం, ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మహేశ్వరం డిపోలో మూడవ రోజు కొనసాగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సంఘీభావం తెలిపారు.ఆయన మాట్లాడుతూ, “కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి కార్మికులకు న్యాయమైన హక్కులు కల్పించాలి. సమస్యలు పరిష్కరించే వరకు బీఆర్ఎస్ పార్టీ కార్మికుల వెంటే ఉంటుంది” అని స్పష్టం చేశారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా సత్య సాయి సేవ సమితి





**నల్లగొండ ,ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి 15వ వర్ధంతి ఆరాధన దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం శ్రీ సత్యసాయి సేవా సమితి, నల్లగొండ వారి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. రోజు రోజుకు పెరుగుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని, ఉదయం నల్లగొండ పట్టణములో వీటి కాలనీ, బస్టాండ్ భాస్కర్ టాకీస్ ప్రాంతాల్లో రోడ్డు ప్రక్కన ఉన్న చెప్పులు కట్టుకొనే పేద వారికి ఎండ నుండి కాపాడుకునే నిమిత్తము పెద్ద గొడుగులు పంచడం జరిగింది. అదేవిధంగా మిర్యాలగూడ బైపాస్ రోడ్డు వద్ద గల లెప్రసి కాలనీలో 100 మందికి మహా నారాయణ సేవ (అన్నదానం )నిర్వహించడం జరిగింది. సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ రోడ్డు వద్ద నిర్వహిస్తున్న చలివేంద్రములో ఈరోజు మంచి నీటితో పాటు మజ్జిగ కూడా పంపిణీ చేయడము జరిగింది. ఈ సేవా కార్యక్రమాలలో సమితి కన్వీనర్ విశ్వేశ్వర్, స్త్రీ మరియు పురుషుల సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం, పరామర్శ




**ఆమనగల్లు, ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు నవచైతన్య కాలనీకి చెందిన డొంకి జంగమ్మ అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు, ఆ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము గురువారం మృతురాలి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యం కల్పించారు. తనవంతు సహాయంగా ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా 7వ వార్డు గుర్రం గుట్ట కాలనీకి చెందిన కోట్ల యాదగిరి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న కౌన్సిలర్ పాపిశెట్టి రాము మృతుడి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి అధైర్య పడకండి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఆయన వెంట శ్రీను నాయక్, చలిచీమల సతీష్, జంతుక కిరణ్, యాదయ్య తదితరులు ఉన్నారు.

# ఆర్టీసీ కార్మికులకు అండగా ప్రజా ప్రభుత్వం

-ఆర్టీసీ కార్మికుల డిమాండ్లకు ప్రభుత్వం సానుకూలంగా ఉంది
-ప్రాణత్యాగాలొద్దు శాంతియుతంగా పరిష్కరించుకుందాం
-మంచాల మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి సలాం
కాంగ్రెస్ గ్రామ ప్రధాన కార్యదర్శి చిందం శ్రీశైలం



**ఇబ్రహింపట్నం ,ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మంచాల మండల పరిధిలోని ఆరుట్లలో ఆర్టీసీ కార్మికులకు సంఘీభావం తెలిపిన కాంగ్రెస్ నాయకులు .. గత రెండు రోజులుగా ఆర్టీసి కార్మికులు చేస్తున్న సమ్మెకు ఆరుట్లలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా మంచాల మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి సలాం ఆరుట్ల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిందం శ్రీశైలంలు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు చేస్తున్న డిమాండ్లకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని దయచేసి ఎవరూ ప్రాణత్యాగాలు చేసుకోవద్దని శాంతియుత నిరసనల ద్వారా పరిష్కరించుకోవాలని కోరారు ఆర్టీసీ కార్మికులు చేస్తున్న డిమాండ్లను పరిష్కరించడానికి మంత్రివర్గం చర్చిస్తుందని అన్నారు గతంలో ఆర్టీసీ కార్మికులను చిత్రహింసలకు గురి చేసినవారు నెలనెలా జీతాలు సక్కగా ఇయ్యని వారు సమ్మెను హేళన చేస్తూ మాట్లాడుతూ ప్రభుత్వంలో విలీనం అయ్యేదా పొయ్యేదా అంటూ అపహాస్యం చేసినవారు నేడు నీతులు మాట్లాడుతున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కంబాలపల్లి భాస్కర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిమల్ల చంద్రయ్యముదిరాజ్, వెదిరె రమణారెడ్డి , కంబాలపల్లి బుగ్గరాములు, ఎండి గాలేబ్, ఎన్నుదుల సురేష్, ఎండి ఇమ్రాన్, బీఆరెస్ మండల అధ్యక్షులు చీరాల రమేష్ , మంకు వినోద్, బిజెపి పార్టీ నాయకులు కొంగర జనార్దన్ రెడ్డి , పాండాల జంగయ్యగౌడ్ , మెండు వెంకటరెడ్డి, సిపిఎం పార్టీ నాయకులు మాజీ.కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ యూసూప్ అలీ ,బడ్డు విజయ్ కుమార్ , డిఎస్ పి పార్టీ నాయకుడు వార్డుసభ్యుడు కొండిగారి శ్రావణ్ కుమార్, ఉపాధ్యాయ తపస్ సంఘం రంగారెడ్డి జిల్లాకార్యదర్శి పూజారి రమేశ ముదిరాజ్ , తెలంగాణ ఉద్య మకారుడు ఆనంగల్ల పరమేష్, రిపోర్టర్ వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ , ప్రజాగలం దామెర భూపాల్ , పెద్దలు రావుల చంద్రయ్య , ఆర్టీసీ కార్మికులు లాలగారి గణేష్ ,బోయపల్లి జంగయ్య ,పంబల బుగ్గరాములు, పంది జంగయ్య ,అనంగళ్ళ దేవరాజ్ ,బండకాడి జంగయ్య, చీమర్ల కృష్ణ ,మా డపాకుల శేఖర్, దోమ జంగయ్యయాదవ్ ,బాలం బీరప్ప, మహమ్మద్ హాశీజత్, రావుల యాదగిరి, సిహెచ్ వెంకటేష్ ,బి ఐలయ్య, నాగరాజు, డి జంగయ్య తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ఆర్టీసీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి

- మరో ఉద్యమం తప్పదు
-సామాజికవేత్త జాతీయ బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ .




**దేవరకొండ ఏప్రిల్ 24. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
దేవరకొండ పట్టణంలో తెలంగాణ ఆర్టీసీ కార్మికుల మూడవరోజు నిరసనగా భారీ ర్యాలీ నిర్వహించినారు. ఆర్టీసీ అన్ని కార్మిక సంఘాలు జేఏసీ సంఘాలు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ ర్యాలీలో పాల్గొని కార్మికులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లా నర్సంపేట డిపోలో ఆత్మహుతి చేసుకున్న డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి విషాదకరం. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఆత్మహత్యలు వద్దు ఆత్మాభిమానం ముద్దు, తనువూ చాలించకు సమస్యతో తలపడు. అని కార్మికుల లోకానికి చెప్పారు. ఆత్మహుతి కాదు ప్రభుత్వ హత్య నే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి టిఎస్ఆర్టిసిని ప్రభుత్వంలో విలీనం చేస్తానని, నూతన పిఆర్సిని ప్రకటిస్తామని, ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని, కార్మికుల యొక్క అన్ని డిమాండ్లను పరిష్కరిస్తామని పరిష్కరించకపోవడం వలన కార్మికులను మోసం చేసినట్లే అని వెంటనే ప్రభుత్వం పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసి సాధించుకుంటామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కోటేశ్వరరావు, టీజీ ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఇరుగదిశీడల శ్రీను, వైఎస్ చైర్మన్ ఓరుగంటి రమేష్ గౌడ్, గడ్డం రాజేందర్ గౌడ్, నాగమణి,యాదమ్మ ,పుష్పలత, సుస్మిత, పున్న బిక్షమయ్య, యాదయ్య చారి, విజయమ్మ, రంజాన్ బేక్, చెరుకు అంజి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారులు జాతీయస్థాయి క్రీడల్లో రాణించాలి

- కౌన్సిలర్ పాపిశెట్టి రాము
- జాతీయస్థాయి క్రికెట్ టీం కు సెలెక్ట్ అయిన విద్యార్థిని ‘ గౌతమి’ కు ఘన సన్మానం




**ఆమనగల్లు, ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
గ్రామీణ క్రీడాకారులు జాతీయ స్థాయి క్రీడలలో రాణించాలని ప్రముఖ సంఘ సేవకులు, 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము అన్నారు. కడ్తాల్ మండలం ముద్విన్ గ్రామానికి చెందిన ఈర్లపల్లి అరుణ విజయ్ కుమార్ దంపతుల కుమార్తె గౌతమి కమ్మధనం పాఠశాలలో చదువుతు చదువుతో పాటు క్రికెట్ ఆడాలని పట్టుధలతో కోచింగ్ టకోచ్ అబిత్ హుస్సేన్ )తీసుకొని అండర్ 15 మధ్యప్రదేశ్ గ్వాలియర్, అండర్ 19 చండీగర్, తెలంగాణ ఖమ్మం జిల్లాలో రాష్ట్రీయ స్థాయి క్రికెట్లో రాణించింది. ఈ మేరకు జాతీయస్థాయి క్రికెట్ టీం సెలెక్ట్ కావడం జరిగింది. విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు, 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము శుక్రవారం ఆయన నివాసంలో గౌతమి ను శాలువాతో సత్కరించి తన వంతు సహాయంగా పారితోషకం అందించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలని సూచించారు.

# ఈనెల 27న కో- ఆప్షన్ ఎన్నిక




**ఆమనగల్లు, ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఆమనగల్లు మున్సిపాలిటీలో గురువారం నిర్వహించాల్సిన కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక కోరం లేకపోవడంతో వాయిదా పడింది. నిర్ణీత సమయానికి సరిపడా సభ్యులు హాజరు కాకపోవడంతో ఎన్నిక ప్రక్రియను కొనసాగించలేకపోయారు. దీంతో ఎన్నికను ఈనెల 27వ తేదీకి మార్చినట్లు మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజున ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తామని ఆయన వెల్లడించారు.

# ఆర్థిక సహాయం



**ఆమనగల్లు, ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు నవచైతన్య కాలనీకి చెందిన డొంకి జంగమ్మ అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఒగ్గు మహేష్ గురువారం మృతురాలి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యం కల్పించారు. తనవంతు సహాయంగా 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. అధైర్య పడకండి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఆయన వెంట పులి కంటి చిన్న మైసయ్య, భీమయ్య, మహేష్, శివ, కార్తీక్, మహేష్ తదితరులు ఉన్నారు.

నీలగిరి ఎక్స్‌ప్రెస్

శనివారం 25 ఏప్రిల్ 2026

# ప్రేమ, సేవకు ప్రతిరూపం సత్యసాయి బాబా

- చైర్మన్ పత్యనాయక్

- ఘనంగా ఆరాధన దినోత్సవం






**ఆమనగల్లు, ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** భగవాన్ శ్రీ సత్యసాయి బాబాను ఈ భూమిపై మనం దర్శించిన దైవ స్వరూపమని, ప్రేమ, సేవ, శాంతి, మానవత వంటి విలువలకు బాబా నిలువెత్తు నిదర్శనమని ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ పత్యనాయక్ అన్నారు. సత్య సాయి బాబా ఆరాధన దినోత్సవాన్ని శుక్రవారం పట్టణ కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో సమితి అధ్యక్షులు దొంతు శ్రీను అధ్యక్షతన భక్తులు అత్యంత ఘనంగా నిర్వహించి, పలు ప్రత్యేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేరకు ఉదయం సత్యసాయి మందిరంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా భక్తులు ఆలపించిన భజన కీర్తనలు సత్యసాయి నామస్మరణం మార్మోగింది. భక్తుల రాకతో మందిరం ఆవరణ కోలాహలంగా దర్శనమిచ్చింది. చిన్న పెద్ద తేడా లేకుండా అన్ని వర్గాల భక్తులు ఆరాధన దినోత్సవంలో పాలుపంచుకున్నారు. అనంతరం ఆవరణలో ఏర్పాటుచేసిన నారాయణ సేవ (అన్న ప్రసాద వితరణ) కార్యక్రమాన్ని మున్సిపాలిటీ చైర్మన్ నేనావత్ పత్య నాయక్, కౌన్సిలర్లు పాపిశెట్టి రాము, ఎర్రవోలు మహేష్ పుల్లారెడ్డి అనూష శ్రీశైలం లతో కలిసి ప్రారంభించారు. పెద్ద ఎత్తున భక్తులు ఆరాధన దినోత్సవంలో పాల్గొని సాయి బాబాను ప్రార్థించారు. కార్యక్రమంలో సమితి కమిటీ సభ్యులు డాక్టర్ దొంతు పుల్లయ్య, ఆమనగంటి సంజీవ్ కుమార్, గుర్రం సురేష్, పల్లె అల్లాజి గౌడ్, గాజుల శ్రీను, బ్రహ్మచారి, తిరుపతయ్య, దాస శ్రీను, జగన్మోహన్, ఆర్టిఏ శేఖర్, శ్రీశైలం, పోలిశెట్టి శ్రీను, పోలిశెట్టి నందు, శ్రీధర్, నాగిళ్ల లింగం, నాగిళ్ల శంకర్, రాజ వర్ధన్ రెడ్డి, కృష్ణారెడ్డి, ఆలేటి నారాయణ సాగర్, రాము గోల్డ్, ప్రభాకర్, ఆటో మల్లేష్, గంజి వెంకటేష్, దొంతు సంధ్య, సృజన, శైలజ, అలివేలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై రాజీ పడే ప్రసక్తే లేదు

- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**పెద్దపల్లి, ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** రైతుల నుండి గింజ కటింగ్ లేకుండా వడ్ల కొనుగోలు జరుగుతున్న నియోజకవర్గంగా పెద్దపల్లి రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలుస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. శుక్రవారం పెద్దకాల్వల, పెద్దబొంకూర్, కొత్తపల్లి, మూలసాల భోజన్నపెత, మారేడుగొండ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుల పంటలను కటింగుల పేరిట దోపిడి చేశారని విమర్శించారు. రైతు సమస్యలపై రాజీ పడే ప్రసక్తే లేదని, రైతులు తనను రైతుబిడ్డగా భావించడం గర్వకారణమని అన్నారు. కొనుగోలు పూర్తయిన వెంటనే ఒకటి రెండు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని, సన్న వడ్లకు బోనస్ ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు. రైతు భరోసా విడతల వారీగా విడుదలవుతోందని, దుష్ప్రచారాలను నమ్మవద్దని సూచించారు. రైతులు వరి కాకుండా పంటల మార్పిడి పై శ్రద్ధ చూపాలని, సేంద్రియ ఎరువులు వాడితే భూసారం పెరుగుతుందని ఆయన సూచించారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రిబ్కా సంతోష్, ఉపసర్పంచ్ శిలారపు శ్రీనివాస్, కాంగ్రెస్ కార్యకర్తలు, వార్డ్ సభ్యులు, రైతులు, హమాలీ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# యువత క్రీడాల ద్వారా మానసిక ఉల్లాసం పెంపొందించుకోవాలి.

- దాసరి ఉష



**పెద్దపల్లి, ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** యువత వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం పెంపొందించుకోవాలని బీసీ జేఏసీ జిల్లా చైర్‌పర్సన్ దాసరి ఉష పిలుపునిచ్చారు. గత పది రోజులుగా పెద్దపల్లి నియోజకవర్గంలో ఆమె ఆధ్వర్యంలో జరుగుతున్న జ్యోతిబా పూలే -- అంబేద్కర్ జై యుగం క్రికెట్ టోర్నమెంట్లో భాగంగా శుక్రవారం ఎలిగేడు మండల కేంద్రంలో మ్యాచ్ వైభవంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన దాసరి ఉష టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ మహానీయులైన జ్యోతిబా పూలే, అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో యువత అట్టడుగు స్థాయి నుండి ఎదగాలని, గెలుపోటముల కంటే క్రీడా స్ఫూర్తి ముఖ్యమని పేర్కొన్నారు. ప్రతి గ్రామీణ క్రీడాకారుడిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఉత్కంఠభరిత పోరులో ఎలిగేడు టీం విజేతగా నిలవగా, శివపల్లి టీం రన్నరప్‌గా నిలిచింది. విజేతలకు రూ.10 వేల నగదు, షీల్డ్‌ను, రన్నరప్‌కు రూ.5 వేల నగదు, షీల్డ్‌ను దాసరి ఉష అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎలిగేడు సర్పంచ్ కప్పల ప్రవీణ్, ఉపసర్పంచ్ ముంజం నరేష్, నర్సాపూర్ సర్పంచ్ పల్లెర్ల వెంకటేష్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, అసెంబ్లీ కోఆర్డినేటర్లు అబ్దుల్ మాలిక్, బొల్లం భూమేష్, మొలుమూరి శేఖర్, నిర్వాహకులు బి. వినోద్, ఎ. రమేష్, జి. అక్షయ్, క్రీడాకారులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల నిరసనకు మేయర్ కొలగాని శ్రీనివాస్ మద్దతు



**కరీంనగర్, ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) కార్మికుల డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలని కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన ఆర్టీసీ డిపో వద్ద కార్మికులతో కలిసి ఆందోళనలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు. అనంతరం బస్టాండ్ నుండి అమరవీరుల స్థూపం వరకు కార్మికులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. మేయర్ మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, బకాయి వేతన సవరణలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మొండి వైఖరిని వీడి కార్మిక సంఘాలతో చర్చలు జరిపి 32 న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సూచించారు. ఆర్టీసీ పీఆర్సీని వెంటనే ప్రకటించి, కొత్త బస్సులను కొనుగోలు చేసి సంస్థను బలోపేతం చేయాలని ఆయన కోరారు. అద్దె బస్సులను నడపడం కార్మికులకు అన్యాయం అవుతుందని, 2021 వేతన సవరణలను అమలు చేసి సమ్మెను విరమింపజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చంద్ర, దేవసాని సరస్వతి, మాసం గణేష్, తోట అనిల్, ఆర్టీసీ యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# బెదిరించి బైక్ దోచుకొన్న రౌడీషీటర్ అరెస్ట్




**ఆమనగల్లు, ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని బస్టాండ్లో ఇటీవల ఒక వ్యక్తిని బెదిరించి మోటార్ సైకిల్ లాక్కొని పారిపోయిన రౌడీషీటర్ నేనావత్ పవన్ కళ్యాన్ ను పోలీసులు అరెస్ట్ చేసినట్లు సీఐ వేంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విటాయిపల్లిలో పారిపోతుండగా పట్టుకొని రూ.60 వేల విలువైన బైక్ స్వాధీనం చేసుకొన్నారు. నిందితుడిపై ఇప్పటికే 10కు పైగా కేసులు ఉన్నట్లు తెలిపారు. మెజిస్ట్రేట్ ఆదేశాలతో చంచల్గూడ జైలుకు రిమాండ్ చేశారు.

# ఘనంగా హిందూ విరాట్ సమ్మేళనం



**కరీంనగర్ రూరల్, ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** బొమ్మకల్ ఉప మండలం ఆధ్వర్యంలో దుర్శెడ్ గ్రామంలో హిందూ విరాట్ సమ్మేళనం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పురాణం మహేశ్వర శర్మ హాజరై మాట్లాడుతూ, హిందూ ధర్మం మతం కాదు, జీవన విధానం అని, భారతదేశం ప్రపంచానికి ఆదర్శమని అన్నారు. ప్రతి ఒక్కరూ హిందూ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. దేశ ప్రగతికి సత్యం, ధర్మం వంటి విలువలను ఆచరించడం అవసరమని, పంచ పరివర్తనల ద్వారా సమాజంలో మార్పు సాధ్యమని వక్తలు పేర్కొన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ, ఐక్యత అవసరాన్ని ప్రస్తావిస్తూ, ప్రతి ఒక్కరూ ధర్మ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సాంస్కృతిక కార్యక్రమాలు సందడి చేశాయి. హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పాల్గొన్న వారందరికీ భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళనం అధ్యక్షుడు కోరుకంటి వేణు మాధవరావు, ప్రధాన వక్త నిరంజనాచారి, బొమ్మకల్, దుర్శేడ్, నల్లగుంటపల్లి, గోపాలపురం, మొగ్దుంపూర్, చేగుర్తి గ్రామాల హిందూ బంధువులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర, ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలో వడ్ల కొనుగోలు కార్యక్రమాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. రామడుగు మండలంలోని లక్ష్మీపూర్, దత్తోజిపేట, గోపాల్ రావుపేట, రామచంద్రాపూర్, రామడుగు, కొరటపల్లి, షానగర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న వెంకటరాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హాజరై రైతులతో మాట్లాడారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, కొనుగోలు పూర్తయిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని నాయకులు హామీ ఇచ్చారు.

# కార్యవర్గ సభ్యురాలుగా సునీత



**ఇల్లందు ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు భారతీయ జనతా పార్టీ తెలంగాణ మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలుగా ఎన్నుకోబడిన మా సీనియర్ నాయకురాలు సోదరి పెద్దబోయిన సునీత సుచిత్ర పాసి పట్టణ అధ్యక్షులు ఇల్లందు....సుమలత సంజనా సునీత కరుణ శైలజ సుజాత బి శ్రీనివాసరావు చేని శివశంకర్ ధులుబాయి లీల స్రవంతి సుమిత్రా జానకి రేఖా అనూష కోరి ఉషా విద్యావతి సునంద గీత తదితరులు

# ప్రధాన రహదారిపై వీధిదీపాల సమస్యను ఎదుర్కొంటున్న ప్రజలు





**పాలకుర్తి, ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

పల్లె ప్రగతి పేరుతో గొప్పలు చెప్పుకుంటున్న పాలకులు పాలకుర్తి మండల కేంద్రంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించాలని బీఆర్ఎస్ నాయకుడు నలిగంటి శ్యాం కుమార్ అన్నారు. బసంతనగర్ నుండి ఈశాల తక్కల్లపల్లి వరకు రహదారి అధ్వాన్నంగా మారి, వీధి దీపాలు లేక చీకట్లో ప్రయాణం నరకయాతనగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అనేక ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం సంభవించిందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా పాలకులు మొహం చాటేశారని విమర్శించారు. అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ దత్తత గ్రామాలను విస్మరించిందని, వేసవిలో కనీసం చలి వేంద్రాలు కూడా ఏర్పాటు చేయలేదని ఆయన ఆరోపించారు. అభివృద్ధి కేవలం కాగితాలకే పరిమితం అవుతోందని, ప్రజలను ఓట్ల యంత్రాలుగా మాత్రమే చూస్తున్నారని మండిపడ్డారు. బసంతనగర్ విమానాశ్రయం రద్దుతో యువతకు ఉపాధి అవకాశాలు కోల్పోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ప్రజలు రోడ్డెక్కి ఉద్యమించడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.

# నీటి ఎద్దడి నివారణపై చర్యలు తీసుకోవాలి

**- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**





**మానకొండూర్, ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

వేసవిలో తాగు, సాగు నీటి ఎద్దడి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎల్ఎండి కాలనీలోని ప్రజాభవన్‌లో మిషన్ భగీరథ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. పైపు లీకేజీలను నివారించి నీరు వృథా కాకుండా చూడాలని, ప్రజలకు ఎక్కడా నీటి సమస్య తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు.అదే రోజు తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్‌లో బొప్పు వనిత--సంపత్ దంపతుల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి ముఖ్య అతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. తరువాత పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమావేశం నిర్వహించిన ఆయన, నియోజకవర్గంలోని అసంపూర్తి పనులను తక్షణమే పూర్తి చేయాలని, కొత్త పనులకు అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పనులు పూర్తికాక ఆలస్యం అవుతే ప్రజల్లో అపోహలు కలుగుతాయని, అందుకే ఇంజనీరింగ్ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.ఈ సమావేశాల్లో మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ శాఖలకు చెందిన ఇంజనీర్లు, ఎంపీడీవోలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మాడల్ యువ గ్రామసభ నిర్వహణ




**గంగాధర, ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మేరా యువభారత్ కరీంనగర్ ఆధ్వర్యంలో గంగాధర మండలంలోని నాగిరెడ్డిపూర్ గ్రామంలో మాడల్ యువ గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో రాము మాట్లాడుతూ, యువతీ యువకులు గ్రామసభల ద్వారా పాలనపరమైన అంశాలపై అవగాహన పొందడం ఎంతో ఉపయోగకరమని అన్నారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలు గ్రామసభలలోనే సిద్ధమవుతాయని, యువత తమ గ్రామాల్లో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ సందర్భంగా మేరా యువభారత్ జిల్లా యువజనాధికారులు ఎం. వెంకట్ రాంబాబు, గోలి తిరుపతిరెడ్డి, సర్పంచ్ జి. యశోద, ఉపసర్పంచ్ పి. కృష్ణ, మండల పంచాయతీ అధికారి ఎం. చిట్టి, పంచాయతీ కార్యదర్శి లావణ్య పాల్గొన్నారు. మండలంలోని యువతీ యువకులు ఉత్సాహంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆర్టీసీ కార్మికుల ఆందోళనపై తీవ్ర విమర్శలు



**హుస్నాబాద్/కరీంనగర్, ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

నర్సంపేట డిపో డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మబలిదానం రాష్ట్రాన్ని కలచివేసింది. ఆయన మృతికి ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. హుస్నాబాద్ డిపో ఎదుట జరిగిన నిరసనలో పాల్గొన్న ఆయన, శంకర్ గౌడ్ కుటుంబానికి 50 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడకుండా ప్రత్యక్ష పోరాటాలతో డిమాండ్ల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.అదే ఆందోళనలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జనగాం రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం చర్చల పేరుతో కాలయాపన చేయడం సరికాదని, కార్మికుల ప్రాణాలతో ఆటలాడొద్దని హెచ్చరించారు. శంకర్ గౌడ్‌కు ఘన నివాళులు అర్పించిన ఆయన, ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కరీంనగర్‌లో జరిగిన నిరసనలో అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ, ఆర్టీసీ కార్మికుడి మృతిని ప్రభుత్వ హత్యగా భావించాలన్నారు. 40 రోజుల ముందే సమ్మె నోటీసు ఇచ్చినా స్పందించని ప్రభుత్వం నిర్లక్ష్యానికి బలైందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఇచ్చిన హామీలను మర్చిపోయిందని, పెండింగ్‌లో ఉన్న రెండు పీఆర్సీలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఆర్టీసీని బలోపేతం చేయకుండా అద్దె, ప్రైవేట్ బస్సులకు ప్రాధాన్యం ఇవ్వడం సిగ్గుచేటు అని ఆయన అన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే సంస్థ పూర్తిగా ప్రైవేటుపరమవుతుందని హెచ్చరించారు.ఈ నిరసనల్లో గౌడ సంఘం నాయకులు, సీపీఐ, ఏఐవైఎఫ్, ఆర్టీసీ జేఏసీ నాయకులు, కార్మికులు పాల్గొని ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఐఐటిలో గోల్డ్ మెడల్స్ సాధించిన నరేంద్ర విద్యార్థులు




**గంగాధర, ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లి నరేంద్ర విద్యాలయం హైస్కూల్ విద్యార్థులు ఐఐటీలో గోల్డ్ మెడల్స్ సాధించారు. బ్రెయిన్ మ్యాపింగ్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ పరీక్షల్లో 6వ తరగతి విద్యార్థులు ఏ. మేఘన్, జీ. వాస్విక్, జ్. సాయిప్రతిష్, 7వ తరగతి విద్యార్థులు ఏ. అక్షిత, డి. సంజన, ఏ. అభిక్ గోల్డ్ మెడల్స్ అందుకున్నారు.పాఠశాల యాజమాన్యం గంగాధర రాజేశం, గుజ్జుల గోపాల్ రెడ్డి తెలిపారు. విద్యార్థులకు ప్రత్యేక కోచింగ్ ఇచ్చి మొదటి సారిగా ప్రవేశపెట్టిన ఐఐటి కోర్సులోనే విజయాలు సాధించడం పాఠశాల, తల్లిదండ్రులు, అధ్యాపక బృందం, విద్యార్థుల్లో ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు. ఆర్. నిహాల్ గౌడ్ ప్రశంస పత్రం అందుకున్నారు. వచ్చే విద్యాసంవత్సరం మిగతా తరగతులకు కూడా ఐఐటి కోర్సుతో పాటు అబకస్, వేదిక్ మ్యాథ్స్, డిజిటల్ తరగతులు ప్రవేశపెట్టనున్నట్లు యాజమాన్యం వెల్లడించింది. గ్రామీణ ప్రాంతంలో సాంకేతిక విద్యను అందించడమే తమ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి. కరుణాకర్, టి. అరుణ్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# వాసవి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించిన సందర్భంగా పాలాభిషేకం



**అమ్రాబాద్, ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ అమ్రాబాద్ మండలం మాన్ననూరు గ్రామంలోని వివేకానంద చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు, ఆర్యవైశ్య సంఘ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఎంపీ మల్లు రవి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ప్రతి సంవత్సరం వైశాఖ శుక్ల పక్ష దశమినాడు రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా వేడుకలు జరపాలని ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఈ ఏడాది ఏప్రిల్ 26న అన్ని జిల్లాల్లో కలెక్టర్ల ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలు జరుగనున్నాయి.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంజుల రాజారాం, ఆర్యవైశ్య నాయకులు సంబు వెంకటరమణ, ఉమామహేశ్వర, శోభ, జూలూరు సత్యనారాయణ, అమ్రాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.ఏ. రహీం, మాజీ ఎంపిటిసి శివాజీ, సంఘ అధ్యక్షుడు బిల్లు కంటి రమేష్, కందికొండ శంకర్, భాస్కర్, చంద్రమౌళి, కొండపల్లి వెంకటయ్య, పులిజాల శేఖర్, వెంకట్ రెడ్డి, తంబు శ్రీనివాసులు, సుమతినరేష్, గుంత సరిత, వాస భాగ్యం, బాల్ లింగం తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంబు వెంకటరమణ మాట్లాడుతూ, ఆర్యవైశ్య చైర్మన్ కల్వ సుజాత సేవలు వెలకట్టలేనివని, ఆమె కృషితో వాసవి కన్యకా పరమేశ్వరి జీవిత పారాయణం గిన్నిస్ రికార్డులో చోటు చేసుకుందని, రాష్ట్ర పండుగగా జయంతి చేర్చడం ఆర్యవైశ్యుల గౌరవాన్ని ప్రపంచానికి చాటిందని అన్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు



**కరీంనగర్ రూరల్, ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకున్నారు. సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన పెందం జంపన్న, మానకొండూరు మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన దావూ రాజు తమ ట్రాక్టర్లలో ఇసుకను నింపుకొని కరీంనగర్ వైపు తరలిస్తుండగా బొమ్మకల్ ఫ్లైఓవర్ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకొని ట్రాక్టర్లను సీజ్ చేసి కేసులు నమోదు చేసి కోర్టుకు పంపించారు. అక్రమ ఇసుక రవాణా చేస్తే తాసిల్దార్ ముందు బైండోవర్ చేస్తామని, పలుమార్లు పట్టుబడితే సస్పెక్ట్ షీట్లు తెరుస్తామని కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.


# ట్రాఫిక్ నిబంధనలపై వినూత్న అవగాహన



**హుస్నాబాద్, ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

హుస్నాబాద్‌లో ట్రాఫిక్ పోలీసులు వినూత్నంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ట్రాఫిక్ కానిస్టేబుల్ మొగిలి నాయక్ హ్యాండ్ మైక్ ద్వారా పాట రూపంలో వాహనదారులకు సందేశం అందిస్తూ ప్రధాన కూడళ్ల వద్ద నిలబడి "వేగం కన్నా ప్రాణం మిన్న" అనే ప్రత్యేక గీతంతో ప్రజలను ఆకట్టుకుంటున్నారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనాలపై ఇద్దరు కంటే ఎక్కువ మంది ప్రయాణించరాదని సూచించారు. ఈ వినూత్న ప్రయత్నం వాహనదారుల్లో మంచి స్పందన పొందుతోంది.

# గోశాలపై తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్న ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి



**వేములవాడ, ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

గోశాల సమీపంలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రి వద్ద దుర్వాసన వస్తోందంటూ వచ్చిన వార్తలను తెలంగాణ గోరక్ష సంపర్క ప్రముఖుడు ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి ఖండించారు. గోశాల కోసం కేటాయించిన భూమిలోనే ఆస్పత్రి నిర్మాణం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. గోశాలపై నెపం మోపడం ఏకపక్ష చర్య అని విమర్శించారు.గోశాలను తరలించడం పరిష్కారం కాదని, పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం అవసరమని రాధాకృష్ణారెడ్డి పేర్కొన్నారు. గోసంరక్షణపై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, గో ఆధారిత వ్యవసాయాన్ని ప్రోత్సహించి గో ఉత్పత్తుల వినియోగాన్ని పెంచాలని పిలుపునిచ్చారు.అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని, ఆస్పత్రి పరిసరాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని, గోశాల తరలింపు డిమాండ్లను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దేశి గోవంశ సంవర్ధన సమితి, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు చేపూరి అశోక్, సహకార్యదర్శులు గడప కిషోర్, రాములు గౌడ్, గోరక్ష మండల ప్రముఖ లక్ష్మణ్, మహేష్ వేద తదితరులు గోశాలపై తప్పుడు ప్రచారాన్ని ఖండించారు.

# కొలనూర్ ఫీల్డ్ అసిస్టెంట్‌కు కలెక్టర్ సత్కారం



**పెద్దపల్లి, ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఉపాధి హామీ పథకంలో ఆదర్శంగా నిలిచిన ఓదెల మండలంలోని కొలనూర్ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ మిడి దొడ్డి స్వప్నను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సత్కరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫేస్ అథెంటికేషన్ యాప్ ద్వారా కూలీల హాజరును నమోదు చేయడంలో స్వప్న విశేష ప్రతిభ కనబరిచింది. గత వారం రోజులుగా రోజుకు గరిష్టంగా 194 మంది కూలీలతో పని చేయించి జిల్లాలోనే రికార్డు స్థాయిలో హాజరును నమోదు చేసింది. ఈ కృషిని గుర్తించిన జిల్లా యంత్రాంగం శుక్రవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వప్నకు రూ. 5,000 నగదు పురస్కారం (చెక్ రూపంలో) అందజేసింది. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఉపాధి కల్పించడంలో కొలనూర్ ఆదర్శంగా నిలిచిందని, ఇతర పంచాయతీలు కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాళిందిని, అదనపు జిల్లా కార్యక్రమ సమన్వయకర్త సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం పై కుట్రలు ఫలించవు

-సోమారపు రాజయ్య



**హుస్నాబాద్, ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎవరెన్ని కుట్రలు చేసినా అవి ఫలించవని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య అన్నారు. సైదాపూర్ మండల కేంద్రంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించిన ఆయన, జస్టిస్ ఘోష్ నివేదికపై హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని విమర్శించారు. ప్రాజెక్టు కూలిపోయిందని ప్రచారం చేసిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు దానిని బాగు చేస్తామని చెప్పడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. రైతు భరోసా నిధుల విడుదలలో జాప్యం ఎందుకని ప్రశ్నిస్తూ, ఒకే విడుతలో రైతులకు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెకు పార్టీ తరఫున పూర్తి మద్దతు ఉంటుందని, సమ్మె సమయంలో మరణించిన కార్మికుడి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ బిల్లా వెంకట్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చెల్మల రాజేశ్వర్ రెడ్డి, సర్పంచ్‌లు తొంట రజినీకాంత్, మాచమళ్ల శ్రీకాంత్, చాడ అఖిల ప్రకాశ్ రెడ్డి, మాజీ సర్పంచ్ బత్తుల లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ కౌడగాని వీరేశం, గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో సత్యసాయి ఆరాధన



**మహబూబాబాద్, ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సత్యసాయి బాబా ఆరాధన దినోత్సవం సందర్భంగా పట్టణంలో వాసవి ప్రింటర్స్ అధినేత బొడ్ల రామకృష్ణ--నర్మదా ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు, అన్నదానం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 33వ వార్డు కౌన్సిలర్ అజయ్ సారథి రెడ్డి హాజరై, "ప్రపంచానికి ఆధ్యాత్మికత, ప్రేమను పరిచయం చేసిన సద్గురువు సత్యసాయి నాధుడు. కలియుగంలో భజనతోనే భగవంతుడి ఆశీర్వాదం పొందవచ్చు. పరులకు పరోపకారం చేస్తూ ప్రేమతో మాట్లాడాలని ఆయన భోధనలు మనకు నేర్పుతున్నాయి" అని అన్నారు. కార్యక్రమంలో సత్యసాయి భక్తులు పాల్గొన్నారు.

# డీటీఎఫ్ విద్యా సదస్సును విజయవంతం చేయాలని పిలుపు



**కరీంనగర్, ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి. రాజిరెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా డీటీఎఫ్ శాఖలు సంయుక్తంగా ఏప్రిల్ 28న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న మహత్తర విద్యా సదస్సును విజయవంతం చేయాలని డీటీఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు ఎం. రఘుశంకర్ రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించిన ఆయన, ప్రస్తుత విద్యా రంగం అనేక మార్పులు, సవాళ్లను ఎదుర్కొంటోందని, ప్రభుత్వ విధానాలు, ప్రైవేటీకరణ ప్రభావం, నాణ్యమైన విద్య అందుబాటు వంటి అంశాలపై సమగ్ర చర్చ అవసరమని అన్నారు. తెలంగాణ విద్యా రంగం -- వర్తమానం, భవిష్యత్తు, సవాళ్లు అనే ప్రధాన అంశంపై సదస్సు జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, ఉపాధ్యాయుల పాత్ర, విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం వంటి అంశాలపై విస్తృత చర్చ జరుగుతుందని తెలిపారు. ఈ సదస్సుకు వీక్షణం సంపాదకుడు ఎన్. వేణుగోపాల్ ముఖ్య వక్తగా హాజరై ప్రస్తుత విద్యా పరిస్థితులపై విశ్లేషణాత్మకంగా మాట్లాడనున్నారు. అనంతరం రాజిరెడ్డి అభినందన కార్యక్రమం కూడా నిర్వహించబడనుంది. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు బూర సదానందం, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అవాల నరహరి, ప్రధాన కార్యదర్శి చకినాల రామ్మోహన్, సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు అవురం సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వంగ తిరుపతి, పెద్దపల్లి అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు అమిరిశెట్టి దామోదర్, తాళ్లపల్లి తిరుపతి, హుమెరా జబీన్, ఏభూషి శ్రీనివాస్, బొంగాని రమేష్, ఉయ్యాల శంకర్, సార్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# కో-ఆప్షన్ ఎన్నికలపై సర్ధార్ రవీందర్ సింగ్ ఆగ్రహం



**కరీంనగర్, ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కో-ఆప్షన్ సభ్యుల ఎన్నికలను గోప్యంగా, చట్ట విరుద్ధంగా నిర్వహిస్తూ ప్రజాస్వామ్యాన్ని అవమానపరుస్తున్నారని మాజీ మేయర్, రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, 58వ డివిజన్ కార్పొరేటర్ సర్ధార్ రవీందర్ సింగ్ తీవ్రస్థాయిలో ఆరోపించారు. శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగం, మున్సిపల్ చట్టాలను తుంగలో తొక్కుతూ బీజేపీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మండిపడ్డారు. 66 మంది ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన కార్పొరేటర్లను పక్కనబెట్టి ఎన్నికలు జరపడం ప్రజాస్వామ్యానికి అవమానమని అన్నారు. అభ్యర్థుల వివరాలు, అర్హతలు, కేసులు వంటి కీలక సమాచారం కార్పొరేటర్లకు తెలియకుండా ఉంచడం అన్యాయమని విమర్శించారు. ఇది కౌన్సిల్ ఎన్నికలా లేక బీజేపీ పార్టీ అంతర్గత ఎన్నికలా? అంటూ ఎద్దేవా చేసిన ఆయన, కేంద్ర మంత్రి, కరీంనగర్ ఎంపీ బండీ సంజయ్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో అర్హతలేని అభ్యర్థుల కారణంగా ఎన్నికలు వాయిదా పడిన ఉదాహరణను ప్రస్తావిస్తూ, అదే చట్టాన్ని కరీంనగర్‌లో ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. మున్సిపల్ యాక్ట్-2019 ప్రకారం ప్రాతినిధ్యం లేని వర్గాలకు అవకాశం కల్పించాల్సిన నిబంధనలను పక్కన పెట్టారని ఆరోపిస్తూ, పూర్తి జాబితాను వెంటనే బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. అర్హతలేని వారిని ఎన్నుకుంటే న్యాయస్థానాన్ని ఆశ్రయించడంలో వెనుకాడబోమని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌లపై కూడా ఆయన అసంతృప్తి వ్యక్తం చేస్తూ, పారదర్శకత లేకుండా వ్యవహరించడం ప్రజల్లో మున్సిపల్ వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీస్తుందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు అవసరమైతే ఉద్యమానికి సిద్ధమని స్పష్టం చేశారు.

## చైనాలో శాస్త్రవేత్తలు మృతి, అమెరికాలో అదృశ్యం..

# అసలేం జరుగుతోంది?



**వాషింగ్టన్/బీజింగ్ ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రపంచంలోని అగ్ర దేశాల శాస్త్రవేత్తలకు ఏదో జరుగుతున్నది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, హైపర్‌సోనిక్ ఆయుధాలు, అణు పరిశోధన, అంతరిక్ష రక్షణతో సహా అత్యాధునిక సైనిక సాంకేతిక రంగాల్లో పనిచేస్తున్న సైంటిస్టులు చైనాలో మరణిస్తున్నారు. అమెరికాలో అదృశ్యమవుతున్నారు. దీంతో ఈ సైంటిస్టుల మరణాలు, అదృశ్యం యాదృచ్ఛికమా లేక ఏదైనా ప్రణాళికతో పన్నిన కుట్రా? అన్నది అంతుపట్టడం లేదు కాగా, అమెరికాకు చెందిన 11 మంది శాస్త్రవేత్తల్లో కొందరు అదృశ్యం కాగా మరికొందరు అనూహ్యంగా మరణించారు. అణు సాంకేతికత, అంతరిక్ష పరిశోధన, అధునాతన ఆయుధాలు వంటి రంగాలకు చెందిన ఈ సైంటిస్టుల డెత్, మిస్సింగ్ మిస్టరీగా మారింది. 2022 నుంచి ఇప్పటి వరకు 11 మంది అమెరికా సైంటిస్టులు మరణించడం లేదా అదృశ్యం కావడంపై ఆ దేశ రాజకీయ వర్గాలు కూడా ఆందోళన వ్యక్తం చేశాయి. 'విదేశీ ఆపరేషన్' కావచ్చని రిపబ్లికన్ ప్రతినిధి ఎరిక్ బర్లిసన్ అనుమానం వ్యక్తం చేశారు. ఇది చాలా తీవ్రమైన విషయమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. ఎఫ్‌బీఐ దీనిపై దర్యాప్తు ప్రారంభించినట్లు వెల్లడించారు. మరోవైపు చైనాలో పరిస్థితి పూర్తి భిన్నంగా ఉన్నది. రక్షణ రంగంలో ఏఐ, హైపర్‌సోనిక్ ఆయుధాలు, అణు పరిశోధన, అంతరిక్ష రక్షణతో సహా అత్యాధునిక సైనిక సాంకేతిక విభాగాల్లో పనిచేస్తున్న సైంటిస్టులు అనూహ్యంగా మరణిస్తున్నారు. ప్రమాదాలు, ఆకస్మిక అనారోగ్యాల వల్ల 9 మంది శాస్త్రవేత్తలు చనిపోయారు. చైనాలో మరణించిన శాస్త్రవేత్తల వయస్సు 26 నుంచి 68 సంవత్సరాల మధ్య ఉంది. కాగా, 2023 జూలైలో బీజింగ్‌లో జరిగిన కారు ప్రమాదంలో నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ డిఫెన్స్ టెక్నాలజీకి చెందిన 38 ఏళ్ల ప్రొఫెసర్ ఫెంగ్ యాంగ్‌హే మరణించారు. తైవాన్‌కు సంబంధించిన ఏఐ సిమ్యులేషన్‌పై ఆయన పరిశోధన చేస్తున్నారు. 'అధికారిక విధులు నిర్వర్తిస్తూ బలిదానం పొందారు' అని చైనా ప్రభుత్వ అనుబంధ సైన్స్ వేదిక పేర్కొనడం చర్చనీయాంశమైంది. మరోవైపు గత కొన్నేళ్లుగా పలు కీలక రంగాలకు చెందిన చైనా శాస్త్రవేత్తలు మరణించడం మిస్టరీగా మారింది. 2018లో ఇలాంటి రోడ్డు ప్రమాదంలో మైక్రోఎలక్ట్రానిక్స్ నిపుణుడైన 57 ఏళ్ల చెన్ షుమింగ్ మరణించారు. 2023 జూలైలో జరిగిన కారు ప్రమాదంలో సైనిక ఏఐ నిపుణుడైన ఫెంగ్ యాంగ్‌హే చనిపోయారు. 2023 డిసెంబర్‌లో రసాయన శాస్త్రవేత్త అయిన జౌ గ్వాంగ్‌యువాన్ తెలియని కారణంతో మరణించారు. కాగా, 2024 మార్చిలో డేటా శాస్త్రవేత్త అయిన లియు డోంగ్‌హావో ఒక ప్రమాదం తర్వాత చనిపోయారు. 2024 డిసెంబర్‌లో జరిగిన కారు ప్రమాదంలో అంతరిక్ష నిపుణురాలైన 62 ఏళ్ల జాంగ్ జియాక్సిన్ మరణించారు. 2025 జనవరిలో డ్రోన్ నిపుణుడైన 47 ఏళ్ల జాంగ్ డైబింగ్ తెలియని కారణంతో చనిపోయారు. 2025 నవంబర్‌లో బయోమెడికల్ కెమిస్ట్ అయిన లీ మిన్యాంగ్ ఆకస్మిక అనారోగ్యంతో మరణించారు. అయితే కొత్త ఏడాదిలో కూడా చైనా సైంటిస్టుల మరణాలు కొనసాగాయి. 2026 ఫిబ్రవరిలో హైపర్‌సోనిక్స్ నిపుణుడైన ఫాంగ్ డైనింగ్, వైద్యపరమైన సమస్య కారణంగా విదేశాల్లో మరణించారు. 2026 మార్చిలో హైపర్‌సోనిక్స్ పరిశోధకుడైన యాన్ హాంగ్ అనారోగ్యంతో చనిపోయారు. ఇలా రోడ్డు ప్రమాదాలు లేదా అనారోగ్యంతో మరణించిన చైనా శాస్త్రవేత్తలలో చాలామంది వ్యూహాత్మకంగా ముఖ్యమైన సైనిక ఏఐ, హైపర్‌సోనిక్స్, అధునాతన ఆయుధ వ్యవస్థల రంగాలలో పనిచేస్తున్న వారే కావడం గమనార్హం. ఈ నేపథ్యంలో అమెరికా, చైనాలో కీలక రంగాల సైంటిస్టుల మరణాలు, అదృశ్యం మిస్టరీగా మారింది. ఇది యాదృచ్ఛికమా లేక ఏదైనా ప్రణాళికతో కూడిన కుట్రా? అన్నది అంతుపట్టడం లేదు.